

16వ పేజీలో...

## భద్రాద్రి దేవస్థానంలో చంద్ర గ్రహణం అనంతరం భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం

-భద్రాద్రి రామయ్యను అధికసంఖ్యలో దర్శించి తరించిన భక్తజనం
-కన్నుల పండువగా రామయ్య కళ్యాణం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

సోమవారం 30, అక్టోబర్ 2023 16 పేజీలు




# 3500 బీఎస్సీ నర్సింగ్ సీట్లు.. ఖాళీ

ఎడ్యుకేషన్, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలలు బిఎస్‌సి (నర్సింగ్) విద్యను అందిస్తున్నాయి. కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ పరిధిలోని కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు 6500 వరకు ఉన్నాయి. ఈ ఏడాది కేవలం 3000 సీట్లు మాత్రమే భర్తీ కాగా మిగిలిన 3500 సీట్లు రెండు సార్లు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించిన తరువాత కూడా ఖాళీగా ఉన్నాయి.

- కఠిన నిబంధనలతో దక్కని సీట్లు
- పక్క రాష్ట్రాల్లో అర్హతల సడలింపు
- విద్యార్థులకు శాపంగా మారిన నిబంధనలు

మొదటి వెబ్ కౌన్సిలింగ్ అక్టోబర్ 1 నుండి 04 వరకు జరగగా రెండవ కౌన్సిలింగ్ 14 నుండి 17 వరకు నిర్వహించారు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ బిఎస్‌సి (నర్సింగ్)అడ్మిషన్స్ కొరకు చివరి తేదీ 31.10.2023 అని సర్క్యులర్ జారీ చేసింది. అడ్మిషన్స్ యొక్క తేదీలను పొడగించమని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఇంటర్ బైపీసీ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ బిఎస్‌సి (నర్సింగ్) ప్రవేశాలు నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్

2లో...



2లో...

# కాంగ్రెస్‌కు తమ్మినేని.. అల్టిమేటం

- వైరాతో పాటు మిర్యాలగూడ ఇవ్వకపోతే ఒంటరిగా పోటీ
- రెండు రోజుల్లో పొత్తులు తేల్చాలి
- ఇంకా ఎన్నో మెట్లు దిగే పరిస్థితి లేదు
- రాజకీయ విధానాన్ని కాపాడుకునేలా తమ నిర్ణయం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మం, ప్రభాతవార్త
కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటు వైరా అసెంబ్లీ సీట్లను సీపీఎంకు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకుని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రెండు రోజుల్లో ఏ నిర్ణయమైంది తెలపకపోతే తమ పార్టీ అది నాయకత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. లౌకిక శక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే పది సార్లు ఎన్నికలు

8వ పేజీలో...

# జిల్లాలో 9,45,094 మంది ఓటర్లు



- 4,61,315 మంది మహిళలు, 4,83,741 మంది పురుష ఓటర్లు
- జిల్లాలో 1095 పోలింగ్ కేంద్రాలు
- నిష్పక్షపాతంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ఓటర్లకు అందుబాటులో సీ విజిల్ యాప్...

కొత్తగూడెం, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:
రాష్ట్రంలో నవంబర్ 30వ తేదీన జరగనున్న శాసనసభ ఎన్నికలు నిర్వహణకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపద్యంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన పినపాక, ఇల్లెందు, కొత్తగూడెం, అశ్వారా వుపేట, భద్రాచలం నియోజకవర్గాల్లో 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఐదు నియోజకవర్గాల పరిధిలో 9,45,094 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,61,315 మంది

2వ పేజీలో...



16లో..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తుమ్మల ఇక్కడ చేసిన ఒక్క అభివృద్ధి చూపించాలి
- నమ్మిన కేసీఆర్‌కే వెన్నుపోటు పొడిచిన నీకు ప్రజలు ఒక లెక్కా
- అధికార దాహంతో వెంపర్లాడుతున్న వారికి సరిగ్గా బుద్ధి చెప్పండి
- ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



# శత్రువును కూడా మిత్రుడిగా చూసుకున్న

- 40 ఏళ్ల రాజకీయ జీవితం గడిపా
- వెంగళరావు సియంగా ఉన్నప్పుడే మాది కాంగ్రెస్ కుటుంబం
- ప్రతిపక్షాలను కూడా పల్లెత్తుమాట అనలేదు
- నావల్ల నష్టం కష్టం వచ్చిందనే పరిస్థితులు లేవు

# మెచ్చాకు మహిపాల్ బాసట

- వీడిన ఉత్కంఠ
- పేట బిఆర్ఎస్ లో సరికొత్త సమీకరణలు
- ఇన్నేళ్ళకు తుమ్మలను వీడిన దామెర



5లో...

# కాంగ్రెస్‌కు తమ్మినేని అల్టిమేటం

(మొదటి పేజీ తరువాయి..)

జరిగితే దానిలో 8 సార్లు భద్రాచలం స్థానాన్ని సిపిఎం దక్కించుకుందన్నారు. అయినప్పటికీ తాము ఆ స్థానాన్ని త్యాగం చేసుకున్నామని తెలిపారు. మిర్యాలగూడెం, భద్రాచలం, పాలేరు, మధిర, ఇబ్రహీంపట్నం స్థానాలను తమ పార్టీ కోరిందన్నారు. ఈ స్థానాలు కాంగ్రెస్‌తో పొత్తు కోసమో.. లేక ఇతర పార్టీలతో పొత్తు కోసమో ఎంపిక చేసినవి కాదు.. తమ కున్న బలం దృష్ట్యా వీటిని ఎంచుకున్నామన్నారు. కాంగ్రెస్ నాయకత్వం మొదటి నుంచి ఒక మాట స్పష్టం చేస్తూ వచ్చిందన్నారు. భద్రాచలం తమ సిట్టింగ్ స్థానం అందరూ అమ్ముడుపోయినా సరే అక్కడి ఎమ్మెల్యే మాత్రం నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఆయన సీటు మార్చడం తప్పుడు సంకేతాలిస్తుందని కాంగ్రెస్ చెప్పిందని ఒకటి, రెండుసార్లు పట్టుబట్టినా వారు చెప్పిన దాన్ని గౌరవించామన్నారు. అప్పటికీ ఉదాహరణ చెప్తామని త్రిపురలో కాంగ్రెస్ అధ్యక్షుడు తమ పార్టీ సిట్టింగ్ సీటును కోరితే ఇచ్చిన ఉదంతాన్ని కూడా ప్రస్తావించారు. దీంతో భద్రాచలం స్థానాన్ని వదిలేశామన్నారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్క స్థానమైనా ఇవ్వాల్సిందిగా కోరుతూ పాలేరు సీటు అడిగామన్నారు. ఒక దశలో వారు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినా ఆ తర్వాత మీడియాలో లీకులు ఇచ్చారు. ఈ వార్తలు కాంగ్రెస్ పార్టీ లీకుచేసిందా..! లేక పత్రికలు ఊహించి రాశాయా తెలియదు గాని తమ్మినేని వీరభద్రం పట్టుదలతోనే చర్చలు ఆలస్యమవుతున్నాయి అని ఓ పత్రికలో వార్తలు సైతం వచ్చాయన్నారు. తాజాగా మరో పత్రిక మిర్యాలగూడెం, వైరా రెండు స్థానాలు ఇస్తామంటే కూడా వైరాను కాదని పాలేరు కోసమే సిపిఎం పట్టుబడుతుందని మరో పత్రిక రాసిందని తెలిపారు. ఇవేవీ వాస్తవాలు కాదన్నారు. 27న ఉదయం పాలేరు సీటు కుదరదని చెప్పి. కాంగ్రెస్ క్యాండిడేట్‌గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రకటించిందన్నారు. అదే రోజు సాయంత్రం తమ పార్టీ కార్యదర్శి వర్గ సమావేశం జరిగిందని తెలిపారు. దానిలో వైరా సీటును అంగీకరిద్దామనే నిర్ణయం జరిగిందని చెప్పారు. ఆ ప్రకారం మిర్యాలగూడెం, వైరా సీట్లను తీసుకోవడానికి సిద్ధమయ్యామన్నారు. దీనికంటే ముందు ఏఐసిసి నాయకులు ఒకరు వైరా స్థానం నుంచి ఓ ఇండిపెండెంట్ పోటీ చేస్తారని, కానీ నచ్చజెప్పుతామని ప్రతిపాదన తీసుకొచ్చారన్నారు. 27న రాత్రి తర్వాత ఏ ఒక్క నాయకుడు తనతో మాట్లాడలేదన్నారు. అయినప్పటికీ దివారం తానే సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి వైరా తీసుకోవడానికి సిద్ధమని చెప్పానన్నారు. దానికి ఆయన స్పందిస్తూ మిర్యాలగూడెంతో పాటు ఇంకో సీటు ఇక్కడ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని సమాధానం చెప్పారన్నారు. మిర్యాలగూడెంతో పాటు హైదరాబాద్ సిటీలో ఓ సీటు ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. తామెప్పుడు హైదరాబాద్‌లో సీటు అడగలేదు కదా. అని ప్రశ్నించారు. దీనిని బట్టి సిపిఎంతో పొత్తు పట్ల కాంగ్రెస్‌కు సీరియస్ లేదని అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు.

ఈ రాష్ట్రంలో బీజేపీ గానీ, బీజేపీ అనుకూల శక్తులేవీ గెలవొద్దని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ జిల్లాలో కాంగ్రెస్, సిపిఎం కలిస్తే ఏంటో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. తమ ఆర్గనైజేషన్‌ను కాపాడుకునే బాధ్యత తమపై ఉందన్నారు. రాజకీయ విధానం, ఆర్గనైజేషన్‌ను కాపాడుకునే లక్ష్యంతో తప్పకుండా తాము ఆలోచన చేస్తామన్నారు. రేపటి వరకు చూసి, ఎల్లుండి రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం హైదరాబాద్‌లో ఉంటుందన్నారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర కమిటీ మీటింగ్ ఉంటుందని ఒక్కసారి నిర్ణయానికి వచ్చాక సిపిఎం వెనక్కు తగ్గేది ఉండదని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఎం. సాయిబాబు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి పాల్గొన్నారు.

# జిల్లాలో 9,45,094 మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి..)

మహిళా ఓటర్లు, 4,83,741 మంది పురుషులు, 38 మంది ట్రాన్స్‌జెండర్లు, 43 మంది ఎన్ఆర్ఐలు, 731 మంది సర్వీస్ ఓటర్లు, 14,930 మంది దివ్యాంగ ఓటర్లు, 18-19 సంవత్సరాల వయస్సు ఉన్న యువ ఓటర్లు 22,096 మంది, 80 సంవత్సరాలు పైబడిన 13,082 మంది వయోవృద్ధులు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు చేపడుతున్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆరోగ్యం సహకరించని దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, ఆరోగ్యం సహకరించక మంచానికే పరిమితమైన వారి కోసం ఫారం 12డీ ద్వారా ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగానికి అంగీకార పత్రాన్ని తీసుకుంటున్నారు. అలా నమోదు చేసుకున్న వారిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగానికి అవకాశం కలినవంచనున్నట్లు అధికారులు చెప్పున్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు 7 వేల మంది సిబ్బందిని కేటాయించారు. ఇప్పటి వరకు 6300 మంది వివరాలను డేటా ఎంట్రీ చేయడం జరిగింది. మిగిలిన 700 మంది వివరాలు డేటా ఎంట్రీ చేయాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**- పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలు...**

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అధికారులు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. అవసరమైన మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపు సౌకర్యాలు కల్పిస్తున్నారు. సౌకర్యాలు లేని పోలింగ్ కేంద్రాల్లో తక్షణమే సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెప్పున్నారు. నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగ, 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు ఓటుహక్కు వినియోగానికి ఎలాంటి ఇబ్బంది పడకుండా మ్యాపింగ్ చేశారు. సెక్టోరియల్ అధికారులు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సదుపాయాలు పరిశీలన చేయాలని ఎక్కడైనా సౌకర్యాలు కల్పించాల్సి ఉంటే తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశిస్తున్నారు. వర్షాల వల్ల కోతకు గురైన చిరుమళ్ల - కరకగూడెం వంతెన మరమ్మతు పనులను పరిశీలించి పోలింగ్ కేంద్రం 35లో ఓటర్లు ఓటుహక్కు వినియోగానికి వంతెన దాటి రావాల్సి ఉన్నందున రవాణాకు ఎలాంటి ఇబ్బంది పడకుండా మరమ్మతులు పూరినత చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెప్పున్నారు.

**- జిల్లాలో 294 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు**

జిల్లాలో జరిగే శాసనసభ ఎన్నికలను పటిష్టంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన 294 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై మరింత దృష్టి సారించారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నారు. పోలింగ్ ప్రక్రియ పరిశీలనకు సూక్ష్మ పరిశీలకులను నియమిస్తున్నారు. ఆయా కేంద్రాల్లో భద్రత సిబ్బందితో పాటు ఓటరు స్లిప్పులు జారీ చేసే సమయంలో బీఎల్‌వోలు అప్రమత్తంగా విధులు నిర్వర్తించేలా చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు పట్టుకుంటే ముగ్గురు అధికారుల కమిటీ పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్న సొమ్మును భద్రపరుస్తున్నారు.

**- అందుబాటులో సీ విజిల్ యాప్...**

ఎన్నికల్లో అక్రమాలను కట్టడి చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 2018లో సీ విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినా, అక్రమాలకు పాల్పడినా యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రచారం కల్పిస్తున్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడైనా నగదు, మద్యం పంపిణీ చేసినట్లు కనిపించినా... ఎన్నికల నియమావళిని అతిక్రమించినా అప్పటికప్పుడు తీసినా ఫోటో లేదా వీడియోను యాప్ ద్వారా ఫిర్యాదు చేయడానికి అవకాశం ఉంది. యాప్‌లో పోస్టు చేసిన వెంటనే ఆటో లొకేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ అధికారులు 100 నిమిషాల్లో చర్యలు చేపడతారు. 1950 కంట్రోల్ రూమ్‌కు వచ్చిన ఫిర్యాదులపై కూడా జిల్లా అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు 24 గంటల పాటు పనిచేసేలా పటిష్ట పర్యవేక్షణకు ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిస్టిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఎవరైనా అభ్యర్థుల తరపున ఇతరులు ఓటర్లను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు కఠిన చర్యలు ఉంటాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటింపుపై రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

# నేటి నుంచి పీవో, ఏపీవోలకు శిక్షణ తరగతులు

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:

ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు విధులు కేటాయించిన పీవో, ఏపీవోలకు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు విధిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. నియోజకవర్గ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియపై పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విధులు కేటాయించిన సిబ్బందికి ఇప్పటికే సమాచారం అందించామని, ఎలాంటి మినహాయింపు లేదని, తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరుకావాలని ఆమె స్పష్టం చేశారు.

విధులకు గైర్హాజరైతే ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పనిసరిగా పీవో, ఏపీవోలు ఆర్డర్ కాపీ జిరాక్సు, ఓటరు ఐడీ కార్డు జిరాక్సు తప్పని సరిగా వెంట తెచ్చుకొని పోస్టల్ బ్యాలెట్ కోసం సంబంధిత అధికారులకు అందజేయాలని పేర్కొనారు.

# 3500 బిఎస్‌సి నర్సింగ్ సీట్లు ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

అడ్మిషన్ ప్రక్రియను మార్చి కన్వీనర్ కోటా సీట్లకు 63000 వరకు ఎంసెట్ ర్యాంకును మరియు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ర్యాంకును ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం ప్రవేశపెట్టింది. బిఎస్‌సి (నర్సింగ్) కోర్సును ఎంచుకునే విద్యార్థులు మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందినవారని మరియు ఎంసెట్ కోచింగ్‌లో తగిన వనరులు మరియు సమాచారం లేకపోవడం వలన మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పైన ర్యాంకు సాధించలేక ఎంపిక కాలేకపోయారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు అనేక రాష్ట్రాలు అడ్మిషన్ ప్రవేశ అర్హతలను సడలించాయి. ర్యాంక్ ఆధారంగా లేకుండా ఎంసెట్, నీట్ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి బిఎస్‌సి (నర్సింగ్) కోర్సు చేయుటకు అవకాశం కల్పించిన విద్యార్థులకు సహకారం అందించారు. కావున మనరాష్ట్రంలో కూడా బిఎస్‌సి నర్సింగ్ అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని తెలంగాణ ప్రభుత్వంను, మరియు కాళోజీ నారాయణ యూనివర్శిటీని మన రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. తమ యొక్క విద్యా సంవత్సరంను రక్షించాలని పేద, గిరిజన విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:





ఖమ్మం నగరం వాసవి గార్డెన్స్ నందు ఆదివారం ఖమ్మం నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశానికి దాదాపు 2వేల మంది ఆర్యవైశ్యులు పాల్గొని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. తనకు, తన కుటుంబానికి గుర్రం కుటుంబీకులు చాలా దగ్గరగా ఉంటారని తెలిపారు. ఇది తనకు అచ్చు వచ్చిన సమావేశం అని, 2014లో కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన సమయంలో ఇదే ప్రత్యర్థి నా మీద పోటీ చేశారని, 2014 ఎన్నికల్లో ఇదే సభలో ప్రారంభించిన మన ప్రయాణం ఒక దశాబ్దకాలం, ఆర్యవైశ్యులు, వర్తక, వాణిజ్య సంఘాల వారికి తలలో నాలుకలా మెలిగాను అని, ఆర్య వైశ్యులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ ఆయన మీ కులానికి చెందిన వారే అని, ఇవ్వాళ ఉన్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీలు మహాత్మా గాంధీని మింగేశారని అన్నారు. మహాత్మా గాంధీ చేసిన అహింసా పోరాటం గొప్ప పోరాటం అని, అదే తరహాలో సీఎం కేసీఆర్ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకుని వచ్చారని, తెలంగాణ ఉద్యమంలో ఆర్య వైశ్యుల పాత్ర ఎనలేనిదని అన్నారు. కొంత మంది కుహనా మేధావులు వారికే అంతా తెలిసినట్లు కులాల మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేశారని అన్నారు. ఇక్కడ పోటీ భూమి పుత్రుడికి, బూతు పురాణానికి మధ్య జరుగుతుందని, ఎవరు కావాలో ప్రజలు తెల్చుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు సీఎం అభ్యర్థి కూడా లేదని, కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే మన పవర్ కట్ ఆలోచించుకోండి ఆర్యవైశ్యులారా అని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30వ తేదీన మీరంతా కారు గుర్తుపై ఓట్ వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గుర్రం ఉమా మహేశ్వర రావు, చెరుకూరి కృష్ణ మూర్తి, చిన్ని కృష్ణారావు పలువురు మాట్లాడుతూ.. పువ్వాడ అజయ్‌తోటే ప్రయాణం చేస్తామని స్పష్టం చేశారు. పువ్వాగ గెలుపులో మా వంతు బాధ్యత పోషిస్తామని, ఆర్యవైశ్యుల నాయకులు ఈ సందర్భంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఖమ్మంలో ఎమ్మెల్యేగా మళ్ళీ పువ్వాడ అజయ్ ఉంటేనే అందరూ సుఖంగా ఉండొచ్చు అని, మన వర్తక, వాణిజ్య, వ్యాపారాలకు కొండంత అండగా నిలబడతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల సమన్వయ కర్త ఆర్‌జేసీ కృష్ణ, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమా మహేశ్వరరావు, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి, వేములపల్లి వెంకన్న బాబు, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, పులిపాటి ప్రసాద్, గుర్రం తిరుమల రావు, కొత్త వెంకటేశ్వర్లు, దేవత అనిల్, కురువెళ్ళ ప్రవీణ్, గోళ్ళ రాధా కృష్ణ, నరేష్, త్రీ టౌన్ ఇంచార్జి టీవీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ముగ్గురు మహిళా కూలీలకు గాయాలు





*కొణిజర్ల,అక్టోబర్29,ప్రభాతవార్త:*
మండల పరిధిలో ఆదివారం ప్రమాదవశాత్తు అదుపుతప్పి కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడి ముగ్గురు మహిళా కూలీలకు గాయాలయ్యాయి. తనికెళ్ల గ్రామానికి చెందిన సైదులు ఆటోలో, అదే గ్రామానికి చెందిన కూలీలతో పత్తి తీయడానికి వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో బోడ్యాతండా వైపు నుండి తనికెల్ల గ్రామ సమీపంలో ముత్యాలమ్మ గుడి దగ్గర ఆటోఒక్కసారిగా ప్రమాదవశాతునత అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలైన జయమ్మ, మాణిక్యమ్మ, రమణమ్మలకు గాయలయ్యాయి. వారిని వెంటనే స్థానికులు వారిని వైద్య సహాయ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆటోలో మొత్తం 8మంది కూలీలు ఉన్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక కొణిజర్ల ఎస్సై శంకర్‌రావుకు సమాచారం అందించామని స్థానికులు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వలనే ప్రమాదం జరిగిందని, ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# దళితబంధు పైలట్ ప్రాజెక్టు కోసం కృషి చేస్తా: మదన్‌లాల్



*వైరారూరల్, అక్టోబర్29,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేశారని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. శనివారం రాత్రి వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వరనయంలో జరిగిన ఇందిరానగర్ కాలనీ ఆత్మీయుల సమ్మేళనంలో పాల్గొన్నారు. వైరా, కొణిజర్ల మండలాల్లో అధికంగా దళితులు ఉన్నారని, ఈ రెండు మండలాలను దళితబంధు పైలట్ ప్రాజెక్ట్‌గా చేయడంతో పాటు వైరా నియోజకవర్గ మొత్తాన్ని దళితబంధు పైలట్ ప్రాజెక్ట్ క్రింద అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మదన్‌లాల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతిఒక్కరూ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరించాలని అన్నాఉ. దళితబంధు పథకం ద్వారా ఆర్ధికంగా దళిత కాలనీలు అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం అని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం సౌభాగ్యలక్ష్మి పథకాన్ని ప్రవేశపెటటడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి కెసిఆర్ కావాలా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలా అని ప్రశ్నించారు. కళ్యాణలక్ష్మి పథకంతో ఆడపిల్లల పెళ్లికి అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలిచారని తెలిపారు. రైతు ఒధు, రైతుభీమా ప్రాజెక్టుల నిర్మాణంతో వ్యవసాయ రంగానికి పెద్ద పీఠ వేశారని అన్నారు. వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను నా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మదన్‌లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, పమ్మి తిరుమలరావు, మాచర్ల ఆదినారాయణ, అప్పం సురేష్, పలువురు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో కాంగ్రెస్ పోటీలో ఉంటుంది: రాందాస్‌నాయక్



*వైరారూరల్, అక్టోబర్29,ప్రభాతవార్త:*
ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పోటీలు ఉంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. విలేకరుల సమావేశంలో మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేకపోయినా పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా వామపక్షాలకు సీటు కేటాయిస్తున్నారని ప్రచారం జరుగుతుందని, అది వాస్తవం కాదని అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని తెలిపారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాకే టిక్కెట్ వస్తుందని ఆశాభావంతో ఉన్నానని, నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రికి తగిన గుణపాటం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి సహకరిస్తున్న వామపక్షాలు తమ మిత్రులేనని అన్నారు. వైరా రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపి రైతులను ఆదుకోవాలని వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, పొదిలి హరినాథ్, పాలేటి నర్సింహారావు, పల్లపు కొండలు, తోటకూర గోపి, శంకర్‌నాయక్, గుగులోతు రాము, మడక భద్రాచలం, నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంపెల్లి వెంకటికి నివాళి అర్పించిన బానోతు మదన్‌లాల్



*వైరారూరల్, అక్టోబర్29,ప్రభాతవార్త:*
వైరా మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు సోమవరంలో బిఆర్ఎస్ నాయకులు కాంపెల్లి వెంకటి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సోమవరం గ్రామం వచ్చి కాంపెల్లి వెంకటి భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వెంకటి కుటుంబ సభ్యులను బానోతు మదన్‌లాల్ పరామర్శించి ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, పసుపులేటి మోహన్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మద్దెల రవి, బానోతు సక్కుబాయి, మేదరమెట్ల శ్రీనివాసరావు, దారెల్లి పవిత్రకుమారి, డాక్టర్ కోటయ్య, దొంతబోయిన వెంకటేశ్వర్లు, చింతనిప్పు మురళీధర్‌రావు, గొల్లపూడి హరినాథ్‌బాబు, ఏదునూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## పేట బరిలో నాయకపోడు అభ్యర్థిగా వెంకటముత్యం

*దమ్మపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
నాయకపోడు సేవా సంఘం నుండి అశ్వారావుపేట నియోజకవర్గ స్వతంత్ర్య అభ్యర్థిగా మనుగొండ వెంకటముత్యం బరిలో ఉండనున్నట్లు నాయపోడు సేవా సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్‌లో నియోజకవర్గ స్థాయి ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 శాసనసభ ఎన్నికల్లో నాయకపోడు కమ్యునిటికి చెందిన అభ్యర్థిని ఎమ్మెల్యే బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఈ మేరకు అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం సర్పంచ్ మనుగొండ వెంకటముత్యంను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెడుతున్నట్లు తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటముత్యం మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు చిట్టితల్లి సేవా సమితి అంబులెన్స్ ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను మరింత రెట్టింపు చేస్తూ ప్రతీ పేద, బలహీన అన్ని వర్గాలకు సేవలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్తాయి ఆదివాసీ నాయకపోడు సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 45మందిని బైండోవర్ చేసిన పోలీసులు

*కామేపల్లి,అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో రాజకీయ పార్టీలకు చెందిన 45మందిని ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం బైండోవర్ చేశారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండటం, నవంబర్ 30న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకై 45మంది రాజకీయ పక్షాలకు చెందిన వారిని బైండోవర్ చేసి అనంతరం వారిని విడుదల చేశారు.ఎన్నికల కోడ్ అమలుకు ,పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు.ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.

## రూ.59,500లు నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

*కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
కామేపల్లి ఎస్సైపి.ప్రవీణ్ కుమార్ సారధ్యంలో పోలీసులు ఆదివారం రూ.59,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై ప్రవీణ్ కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి క్రాస్ రోడ్ లో వాహన తనిఖీలు చేస్తుండగా హైదరాబాదుకు చెందిన ఉత్తమ్ మాలిక్ రూ.59,500 నగదును కలిగి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నరు.అందుకు సంబంధించిన ఆధారాలను చూపించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల కన్నా ఎక్కువ డబ్బులు ఉంటే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందనది అట్టి డబ్బులను సీజ్ కూడా చేయడం జరుగుతుందని పోలీసులు స్పష్టం చేశారు.

## ముచ్చర్ల లో మద్యం బాటిళ్లు స్వాధీనం

*కామేపల్లి,అక్టోబర్ 29 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో రాయల లక్ష్మి బెల్ట్ షాప్ లో 48 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైపి.ప్రవీణ్ కుమార్ ఆదివారం తెలిపారు.ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండటం, నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ లో మద్యం ను విక్రయిస్తున్నందున బాటిల్లను స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమీణ్ కుమార్ వెల్లడించారు.

## గడపగడపకు బీఎస్పీ ప్రచారం

*కామేపల్లి,అక్టోబర్ 29 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం తాళ్ళగూడెం, పింజరమడుగు, పాతలింగాల, కొత్త లింగాల, ముచ్చర్ల, మద్దులపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు బీఎస్పీ ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌సి అనే నినాదంతో ఇంటింటా తిరిగి ఏనుగు గుర్తు, బీఎస్పీ మేనిపెస్టోను, బహుజన సిద్ధాంతాన్ని ఇల్లందు నియోకవర్గం బీఎస్పీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జీ బాదావత్ ప్రతాఫ్, జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాస్‌రావు, ఆనంద్‌రావు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జీ ధరావత్ శ్రీకాంత్, శేఖర్, మంగిలాల్, కిషన్, నాగేశ్వరరావు, వెంకన్న, రాజేష్, లోకేష్, కిరణ్, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## 13 మంది జూదరులు అరెస్టు


భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

పేకాట శిభిరంపై దాడి చేసి 13 మందిని అరెస్టు చేసిన సంఘటన భద్రాచలం పట్టణ శివారు ప్రాంతంలో ఆదివారం చోటుచేసుకుంది. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజురెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శివారు ప్రాంతంలో పేకాట శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం సీసీఎస్ పోలీసులకు సమాచారం అందిందని అన్నారు. సంయుక్త దాడిలో ఈ మేరకు 13 మందిని అరెస్టు చేసి వారి నుండి రూ.1,28,620ల నగదు, 13 మొబైల్స్, 11 ద్విచ్రకవాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

-సీతానగరంలో జరిగిన యూత్ సమావేశంలో తాత మధు విజ్ఞప్తి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గంలోని ఉన్న గ్రామాలు అభివృద్ధి పథంలోకి వెళ్లాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన డా.తెల్లం వెంకట్రావును గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ తాత మధు యువతకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో మండలం యూత్ సమావేశంలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికుడైనా డా.తెల్లం వెంకట్రావును వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని, ప్రజల సమస్యలు స్థానికంగా ఉన్న నాయకుడికి అవగాహన కలిగి ఉంటాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్సీ తాత మధు, డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, తునికి కామేశ్వరరావు, సోడి తిరుపతిరావు, మట్టా వెంకటేశ్వరరావు, మడకం నాగేంద్రబాబు, వర్సా చిన్నారావు, కొమరం బాలకృష్ణ, జిలకర్ర గంగరాజు, జోగా వెంకటరమణ, కొత్తూరు సీతారామారావు, తోట రమేష్, జుంజురి జైసింహా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నాధుడి సేవలో ఎమ్మెల్సీ తాతా మధు, డాక్టర్ తెల్లం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలం కాలేజీ సెంటర్‌లో గల శ్రీ సాయిబాబా వారి మందిరానికి ఆదివారం ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్‌రావు సందర్శించారు. బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ వారి ఇరువురిని శాలువాలతో సత్కరించారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపై గుంతలు

-తరుచూ ప్రమాదాలు

చోటుచేసుకుంటున్న వైనం

-ఆద మరిస్తే ప్రాణాలు గాలిలోకి ..

-రహదారి మరమ్మత్తులు

పట్టించుకోని రోడ్లు

భవనాల శాఖ అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం, చర్ల ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం టూ దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు మధ్యలో ములకపాడు గ్రామం వద్ద ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి నిత్యం అనేకమంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కానీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంతో అనేకమంది రోడ్డు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల ఇసుక లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వైపు నిత్యం తిరగడంతో ప్రధాన రహదారిపై భారీ గుంతలు పడ్డాయి. ముఖ్యంగా ములకపాడులో పడ్డ భారీ గుంతల్లో రోజుకు రెండు, మూడు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాహనాలపై వెళ్ళే వాహనదారులు రోడ్డుపై ఉన్న గుంతలను అంచనా వేయక గుంతల్లో వాహనాలు పడి ద్విచక్రవాహనం అదుపు తప్పి కింద పడిపోతున్నారు. నిత్యం అనేక మంది యాత్రికులు దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు వివిధ వాహనాలలో వచ్చి వెళ్తుంటారు. రోడ్డుపై ఉన్న గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. ఇట్టి విషయమై పలు వార్త పత్రికల్లో అనేక కథనాలు ప్రచురించినా సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డుపై పడ్డ గుంతల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని వాహనదారులు కోరుకుంటున్నారు. ఇటీవల ములకపాడు గ్రామానికి చెందిన కొందరు యువకులు శ్రమదానం చేసి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు. కానీ వాహనాలు నిత్యం తిరగడంతో మరలా గుంతలు యధా స్థితికి చేరుకున్నాయి. ఏది ఏమైనా రహదారిపై ఉన్న గుంతలపై మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని వాహన దారులు ముక్తకంఠంతో సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో 100 కుటుంబాలు చేరిక

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డా.తెల్లం

చర్ల ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం చర్ల అంబేద్కర్ నగర్‌లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్, సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు సూచనలతో బూత్ కమిటీ నాయకుడు బోల్ల వినోద్ నేతృత్వంలో దాదాపు 100 కుటుంబాలు ఆదివారం భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఇంచార్జి మనె రామకృష్ణ, డివిజన్ నాయకులు రమేష్ గౌడ్, చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజరావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

సారపాక, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిసి సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు అధ్యక్షతన ఆదివారం బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలో బీసీ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలకు అన్నీ రాజకీయ పార్టీలు సీట్ల విషయంలో చేస్తున్న జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడారు. అదే విధంగా పినపాక నియోజకవర్గంలో అధిక జనాభా కలిగిన బిసిలు ఎటువైపు ఉండాలి అనే దానిపై నియోజకవర్గం బిసి ప్రతినిధులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు, జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, పినపాక నియోజకవర్గ ఇంచార్జి నిదానపల్లి బాలకృష్ణ, మండల అధ్యక్షులు దాసరి సాంబ, మండల మహిళా అధ్యక్షురాలు బెల్లపుకొండ అనితచ మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు, బీసీ నాయకులు గోవిందు వెంకటేశ్వరరావు, కేశగాని శ్రీనివాస్ గౌడ్, అశ్వాపురం మండల నాయకులు అండెం గంగరాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం

-చర్చిలో ప్రత్యేక ప్రార్ధనల కార్యక్రమంలో పాల్గొన్న రేగా

సారపాక,ప్రభాతవార్త :



ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయితీలోని కల్వరీ మార్గం గ్లోరియస్ చర్చి నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రేగాను పాస్టర్‌లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాలకు సముచిత స్థానం ఇచ్చి అందరిని గౌరవించిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి మతానికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చింది. అని అయన పేర్కొన్నారు. నేటి కాలంలో క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు. శత్రువునైన క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారిని సాటి మనుషుల పట్ల ప్రేమ కరుణ సహనం అనే దయా గుణాలు అనివార్యమైందని అన్నారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు.

## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:

గరగ సత్తెమ్మ వర్ధంతి సందర్భంగా మీ కోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతి ఆదివారం అన్నదానం 102వ వారం కార్యక్రమానికి వారి మనవరాలు మనవడు పి.జానకిరాం, మల్లీశ్వరి దంపతులు పంపిణీ రూ.5వేలు వితరణతో ఆదివారం మధ్యాహ్నాం 12:30కు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చయడం ఎంతో పుణ్యకార్యమని, వారి ఆకలి తీర్చడమనే సాంప్రదాయం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాది మురళీ కృష్ణ, మర్ల ప్రసాద్, దొడ్డి సూరిబాబు, దొడ్డి రమణారావు, కొమరవరపు రవి, గొమ్ముగూడెం చారి, కొమారి శ్రీను, భద్రం, వరికల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చాకు మహీపాల్ బాసట

## వీడిన ఉత్కంఠ

### పేట బిఆర్ఎస్ లో సరికొత్త సమీకరణలు
### ఇన్నేళ్ళకు తుమ్మలను వీడిన దామెర

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దామెరకుమార మురళీ మహీపాల్.., వర్తమాన రాజకీయాల్లో ఈపేరు వినని వా రుండరు. అశ్వారావుపేట మండలంలో అసలామాట కొస్తే రాష్ట్ర స్థాయిలోనే ఈ జమిందారీ కుటుంబానికి అన్నివిధాలుగా ప్రత్యేక స్థానమున్నది. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే., కన్ననాయన సార్థక నామధేయంగల మహీపాల్., ఈరోజు ఎంఎల్ఏ మెచ్చా.నాగేశ్వరరావుకు తన బహిరంగ మద్దతు ప్రకటించి ఉత్కంఠకు తెర దింపారు. రాజకీయాలన్నాక ఇవన్నీ సాధారణమే అయినా., ఈ ప్రస్తావనకు ఇంత ప్రాధాన్యత ఎందుకు ఉన్నదో ఒక్కసారి సింహావలోకనం చేసుకుందాం. ఈయన తొలినుంచీ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోటరీలో ప్రధాన అనుచరుడు. ముఖ్య సలహాదారుగా కూడా పేరువడ్డారు. కాగా., ఈరోజున తుమ్మల కాంగ్రెస్ లో చేరినప్పటికీ., దామెర మాత్రం అధికార బిఆర్ఎస్ ని వీడకుండా నిలబడ్డారు. ఐతే ఇందులో ఒక ట్విస్ట్ ఉంది. నాగేశ్వరరావు., ఈ పార్టీని వ్యతిరేకించిన తరువాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు వస్తున్న సందర్భంగా జరిగిన ఈవెంట్ లో మాత్రం డికెఎం పాల్గొన్నారు. నాయకన్ గూడెం స్వాగత సన్నాహాల్లో ప్రముఖంగా కనిపించారు. దీంతో వీరిద్దరి బంధం ఇక్కడా కొనసాగుతుందని అంతా అనుకున్నారు. కానీ చివరికిలా అయింది. తాను కాంగ్రెస్ కి బద్ధ వ్యతిరేకినని, ఈ మాట నేరుగా తుమ్మలకు ప్రత్యేకంగా చెప్పానని కూడా మహీపాల్., ప్రభాతవార్తకు ఒక సందర్భంలో తెలిపారు. పైగా రాష్ట్రంలో తిరిగి కెసిఆర్ సర్కార్



రావడం ఖాయమని., రైతులకు ఆసరాగా ఉన్న ఈ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం విశ్వాసఘాతుకమని భావిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు. కాకపోతే ఇన్నిరోజులూ ఈయన తన నిర్ణయాన్ని బహిర్గతం చేయలేదు. ఎన్ని సమస్యలున్నా తుమ్మలతోనే పయనిస్తారని కాంగ్రెస్ వారు ఆశపెట్టుకున్నారు. గడచిన నెల రోజులకు పైగా "అటా ఇటా అనే సస్పెన్స్" కొనసాగుతున్న దశలో ఆదివారం నేరుగా మెచ్చా నాగేశ్వరరావుకే చేయందించారు. వినాయకపురం లో జరిగిన పార్టీ సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని "ఈ ఎంఎల్ఏ వంటి మృదు స్వభావిని తన 42 ఏళ్ళ జీవితంలో చూడలేదని" కితాబునిచ్చారు. మంచి మనిషి., ఇతరులకు హానిచేయని వ్యక్తి, అందువల్ల అందరూ ఆశీర్వదించాలనీ డికెఎం మహీపాల్ వేదికమీదనుంచే విజ్ఞప్తి చేయడం ఒక విశేషం. ఇంత ప్రముఖంగా దీన్ని ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే., రాజకీయాల్లో పరిస్థితులు ఎప్పుడూ ఒలా ఉండవనడానికి ఇదో చక్కని ఉదాహరణ. తుమ్మల నాగేశ్వరరావుకి కటీఫ్ చెప్పేయడం ఇందులో ప్రత్యేకం.

**క్యాడర్ ని ఒప్పించుకోగలుగుతారా ?**

మహీపాలయితే ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. మరి ఆయన క్యాడర్ యావత్తూ ఈ విషయంలో ఒకే మాటమీద ఉన్నదా అనే విషయంలో కాస్త తేడా వాతావరణం ఉన్నట్లు గుసగుసలున్నాయి. మండలంలోని కొందరు సీనియర్లు దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. శనివారం రాత్రి మల్లగుల్లాలు పడ్డారట. రాజకీయాల్లో నమ్మకమనేది ప్రధాన అంశంగా ఉంటుందని, తాము నిర్ణయం తీసుకుని బిఆర్ఎస్ వెంట నడిచినప్పుడు కనీస ఆత్మాభిమానాన్ని అందించే పరిస్థితి ఉంటే చాలని, ఇంతకుమించి నిర్బంధమేదీ అవసరం లేదని, ఈ ఒక్క విషయంలో గ్యారంటీ కావాలని క్యాడర్ డికెఎం ముందు ప్రతిపాదించినట్లు తెలిసింది. చూడ్డానికి ఈ అంశం ప్రాధాన్యత లేనిదిగా ఉన్నప్పటికీ, ఇందులో చాలా లోతైన వ్యవహారం దాగి ఉన్నది. ఓ జిల్లాస్థాయి ప్రజాప్రతినిధి రెండు రోజుల క్రితం ఓ పెద్దాయన ఇంటికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసేందుకు చేసిన ప్రయత్నం బెడిసికొట్టినట్లు ప్రచారం జరుగుతున్నది. "ఒకళ్ళ ఇంటికి వెళ్ళేదేంటి., మన నిజాయితీనే మనకు శ్రీరామరక్ష" అనే ముక్తాయింపుల నేపధ్యంలో ఆత్మాభిమానమనే అంశం ప్రస్తుతం ప్రధాన అంశంగా ఉన్నది. చూద్దాం ఏం జరుగుతుందో., గౌరవప్రదమైన ఈ శిబిరానికి వారాశించిన మర్యాదలు సమృద్ధిగా సమకూరాలనే ఆశిద్దాం.

## ధరణి కావాలంటే మళ్లీ గెలిపించండి-గోదావరి నీళ్లతో చెరువులు నింపాము

తిరుమలగిరి 29 ప్రభాతవార్త

మళ్లీ గెలిపించి మూడవసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే దళిత బంధు పథకం తుంగతుర్తి నియోజకవర్గం మొత్తం అమలు చేస్తానని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ సమర శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని తీసేస్తాం అంటున్నారని ధరణిని తీసేస్తే రైతు బంధు, రైతులు ధాన్యం అమ్ముకున్న డబ్బులు రైతుల ఖాతాల్లో రావని అన్నారు. రైతు బంధు, భీమా కావాలంటే బిఆర్ఎస్ ను గెలిపించాలని కోరారు. తుంగతుర్తి ప్రాంతం కష్టాలతో కారుణ్యాలతో ఎక్కడ చూసిన కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీల కొట్లాటలతో స్థూపాలు వెలిశాయని ఇప్పుడు గోదావరి జలాలతో చెరువులు నిండి పచ్చని పొలాలతో కళకళలాడుతున్నాయని అన్నారు. పొలాల్లో ఛత్తీష్ ఘడ్ రాష్ట్రం నుండి వచ్చి వ్యవసాయ కూలీలు నాట్లు వేసి పోతున్నారని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా పంట పెట్టుబడికి ఎకరానికి సంవత్సరానికి రైతు బంధు 10 వేలు ఇస్తున్నామని రైతు భీమా 5 లక్షలు అమలు చేస్తున్నామని ఈ పథకం దేశానికే తలమానికమని అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి తెలంగాణకు వచ్చి రోజుకు ఐదు గంటలు కరెంట్ ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ఇక్కడ రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామనేది మరిచిపోయి



మాట్లాడుతున్నారని అన్నారు. కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అని నినాదంతో బయలుదేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. తుంగతుర్తిలో 55 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని కిషోర్ పట్టుబట్టి తెచ్చుకున్నాడని తెలిపారు.

మోత్కూరు మండలంలో బునాది గాని కాలువను భువనగిరి వద్ద ఏర్పాటు చేస్తున్న దేవాదుల ప్రాజెక్టు పనులతో అమలు చేస్తామని తిరుమలగిరి మండలంలోని కొన్ని గ్రామాల చెరువులు నింపడానికి దేవాదుల ప్రాజెక్టు నుండి నీరు అందిస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లను రూ.3000 చేసుకొని విడతల వారీగా రూ.5000 పెంచుకుందామని చెప్పారు. 70 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ వాళ్లు ఇప్పుడు చేస్తామంటున్నారు, అప్పుడు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాష్ట్రాన్ని ఆగం చేస్తారని చెప్పారు. తాము గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేశామని చేతివృత్తిదారులకు ఆర్థికసాయం



అందిస్తూ అందరిని కడుపులో పెట్టుకున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన గాదరి కిషోర్ కుమార్ జైలుకు కూడా వెళ్లాడని మూడవసారి ఆశీర్వదించి లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ రామకృష్ణారెడ్డి, కాసోజు శంకరమ్మ, చెరుకు సుధాకర్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, పిఏసిఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి, శోభన్ బాబు, నాగారం మండల అధ్యక్షులు ఉప్పలయ్య, వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పక్షాల వైఖరిని విజ్ఞతతో ఆలోచించండి

### -2014కు ముందు తరువాత జరిగిన అభివృద్ధిని పోల్చండి
### -ఎన్నికల్లో బీసీల చైతన్యం నిరూపించాలి
### -కోదాడ, తుంగతుర్తి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
### -ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

ప్రభాతవార్త సూర్యాపేట:

ఎన్నికలు రాగానే ఎన్నో రాజకీయ పార్టీలు ప్రజల ముందుకు వస్తాయి. అమలు కాని హామీలను ఇస్తూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తాయి. పార్టీల పరిపాలన విధానం, చరిత్ర, పార్టీల వైఖరిని విజ్ఞతతో ఆలోచించి ఓటర్లు ఎన్నికల్లో మెలగాలన్నారు. గత పాలకుల అభివృద్ధి తెలంగాణ వచ్చిన తరువాత బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఒకసారి పోల్చుకుని చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, తిరుమలగిరి, ఆలేరులలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలల్లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు మించిన ఆయుధం లేదని అదో బ్రహ్మ స్త్రంగా పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో వినూత్న సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేశామన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగన నిలిచిందనడంలో సందేహం లేదన్నారు. తలసరి ఆదాయంలో మూడు లక్షల18వేల రూపాయలతో ముందు వరుసలో నిలిచామన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు పెరుగుతున్నందున కోదాడ ప్రాంతంలో ఎగుమతులకై డ్రైపోర్ట్ నిర్మిస్తామన్నారు. విద్యుత్ వినియోగం కూడా 2200యూనిట్లకు పెరిగిందన్నారు. దళితబంధు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి తదితర పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని దళితబంధు తెలంగాణలో అమలు చేశామన్నారు. విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను సిఎం కెసిఆర్ తిప్పికొట్టారు. తెలంగాణలో 24గంటల కరెంట్ ఇస్తుంటే కర్ణాటక రాష్ట్రంలో 5గంటలు కరెంట్ ఇస్తున్నామని ఆరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత దళితబంధు బడ్జెట్ ను పెంచడంతో పాటు అందరికి అందేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో వలసలను నివారించ గలిగామన్నారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్ నుండి ఎంతో మంది కూలీలు పనుల నిమిత్తం తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోదాడలో బొల్లం మల్లయ్యయాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మాణం చేపడుతామన్నారు. బీసీలంతా ఐక్యంగా పనిచేసి మల్లయ్యయాదవ్ ను గెలిపించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్ కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయన సేవలను మర్చిపోవద్దన్నారు. ఆయనను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా దళితబంధు వర్తింపచేసేలా కృషి చేస్తామన్నారు. దేవాదుల నీరు తుంగతుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అందేలా, బస్వాపురం ప్రాజెక్టు నుండి నీరు అందేలా బునాది కాని కాల్వను వెడల్పు చేయించి మోత్కూరు, అడ్డగూడురుకు నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో కాళేశ్వరం జలాలతో లక్ష20వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. చెరువులు జల కళను సంతరించుకున్నాయన్నారు. పోరాటాల గడ్డ తుంగతుర్తి నియోజకవర్గమన్నారు. అందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇందులో కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఆత్మబలిదానాలు పాల్పడి కేసులు, జైళ్లకు వెళ్లిన సంఘటనలను ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ తాము ఏదో తెలంగాణ ఇచ్చామని చెప్పుకుంటున్నారే తప్ప వెనకాల ఎంతమంది త్యాగాల ఫలితం ఉందో తెలుసుకోవాలన్నారు. దంతాలపల్లి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించినట్లు పేర్కొన్నారు. 30వేల కోట్లతో ఆల్ట్రా మెగా పవర్ ప్లాంట్ పాజెక్టును పూర్తి చేసుకుంటున్నామన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుకోగలిగామన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత తనబిడ్డ అని సభ ముఖంగా పేర్కొన్నారు. ఆమె పలు డిమాండ్లను తమ ముందు ఉంచినందున ఆలేరు నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. భూగర్భ జలాలను పెంచుకోగలిగామని ఆలేరు నియోజకవర్గంలో తాగు, సాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చుకున్నామన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న ఆలేరును సస్యశామలం చేసుకున్నామన్నారు. బస్వాపురం రిజర్వాయర్ నుండి నీటి సరఫరాకు చర్యలు తీసుకోనున్నట్లు కొల్లేటి వాగుపై చెక్ డ్యాం నిర్మించడంతో పాటు మరికొన్ని చెక్ డ్యాంలు నిర్మించుకునేందుకు కృషి చేస్తామన్నారు. సునితను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను కోరారు. ఆలేరు నియోజకవర్గ ప్రాంతంలో భూమి రేట్లు కూడా పెరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ రవిందర్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికయుగేందర్ రావు, కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష, బిఆర్ఎస్ నాయకులు సైదిరెడ్డి, శశిధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, సోమిరెడ్డి, రజాక్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రేమ వివాహాన్ని ఆశీర్వదించిన కుంటుంబీకులు

## - సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ అయిన వీరి వివాహం

చుంచుపల్లి, అక్టోబర్ 29 - ప్రభాతవార్త: మండలంలోని నాలేరియా నివాసం వేముల సందీప్ 25 సంవత్సరాలు హైదరాబాద్ నివాసం చెవుల వాశృతి 19 సంవత్సరాలు వీరి ఇరువురు గత 18 నెలలుగా ప్రేమించుకుంటు ఈ ఏడాది ఆగస్టు 21వ తేదీ వరకు కొత్తగూడెం బాబూక్యాంప్ రామాలయంలో ప్రేమ వివాహం చేసుకోవడం జరిగింది. వీరి ప్రేమను నిరాకరించిన అమ్మాయి తల్లిదండ్రులు మిస్సింగ్ కేసుగా హైదరాబాద్‌లో నమోదు చేయడం జరిగింది. అబ్బాయి కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్‌కి అమ్మాయిని వివాహం అనంతరం తీసుకొని ఆగస్టు 22 తేదీన స్టేషన్‌కు తీసుకెల్లడం జరిగింది. విచారణ నిమిత్తం సఖి కేంద్రానికి అమ్మాయిని తీసుకోవడం జరిగింది. తదుపరి పోలీసు విచారణ అనంతరం అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయిని వారితో ఈ పెళ్లి చెల్లదు అంటూ అబ్బాయిపై ఎటువంటి కేసులు పెట్టమని మా అమ్మాయి అతనికి ఫోన్



చేయకుండా చూసుకుంటామని పెద్ద మనుషుల సమక్షంలో కాగితాలు రాయించి పోలీస్ స్టేషన్‌లో అందజేసి అమ్మాయిని తీసుకొని వెళ్లిపోయారు. అబ్బాయి మీద ప్రేమతో వీరిద్దరూ ప్రేమించుకోవడంతో ఇష్టాన్ని చంపుకోలేక ఆగస్టు నెలలో వెళ్లిన దగ్గర నుంచి అబ్బాయితో తరచూ మాట్లాడటం జరుగుతోంది. ఈ నేపద్యంలో అక్టోబర్ 21న మరలా అబ్బాయి దగ్గరికి తిరిగి వచ్చింది. వీరు ఇరువరు అక్టోబర్ 28న సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆగస్టులో జరిగిన వీరి వివాహాన్ని రిజిస్టర్ చేయించుకోవడం జరిగింది. అబ్బాయి సందీప్ తల్లిదండ్రులు వివాహానికి అంగీకరించి వీరు కడూాఆ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి విషయం తెలుసుకొని వెళ్లి వారిని తమ నివాసానికి తీసుకొని రావడం జరిగింది. మరలా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి అమ్మాయి మిస్సైందని అబ్బాయి వారికి ఫోన్ రావడం జరిగింది. మరి వీరి చట్టబద్ధమైన వివాహానిన్న అమ్మాయి తల్లిదండ్రులు అంగీకరిస్తారా లేక గత ఆగస్టులో జరిగిన విధంగా మరలా ఎవరి దారి వారు చూసుకుంటారా... వీరి ప్రేమ నిలుస్తుందా లేదా వేచి చూడాల్సిందే. పెద్దలు వీరి ప్రేమను అర్థం చేసుకొని దంపతులుగా జీవించే అవకాశాన్ని కల్పించాలని కోరుతున్నారు.

## 80 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### -పేదలకు అండ...గులాబీ జెండా

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు


బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గపహాడ్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు సమక్షంలో పినపాక పట్టి నగర్, మొరంపల్లి బంజర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నుంచి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై సుమారు 80 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలయజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫస్టో తెలంగాణ ప్రజల పాలాట వరమని ఆయన అన్నారు. మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలో పొందుపరిచిన సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 3000అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుబంధు 16వేలకు పెంచనున్నారని గుర్తు చేశారు. మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తామన్నారు. కేవలం పదేళ్లల్లో సీఎం కెసిఆర్ రాష్ట్రంలో సుపరి పనులు అందించి దేశంలోని తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టారున్నారు. పేదలకు అండ గులాబీ జెండా దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేస్తామని అన్నారు. సీఎం కెసిఆర్ సారధ్యంలో బిర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది అన్నారు. తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డిబియ్యానికి బదులు సన్న బియ్యం ప్రతి కుటుంబానికి 5లక్షల భీమా కల్పిస్తున్నట్లు తెలిపారు.

## రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఝాన్సీ యశస్వినిరెడ్డి

దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఝాన్సీ యశస్వినిరెడ్డి ఆదివారం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఝాన్సీ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ తనకు కేటాయించినందుకు అభినందనలు తెలిపినట్లు, అదేవిధగా పార్టీకోసం పాలకుర్తి ప్రజలకోసం ఎల్లవేళలా కృషిచేస్తానని తెలియచేయడం జరిగిందన్నారు.



## పార్టీ ఆదేశానుసారం పార్టీకోసం ఎల్లవేళలా కృషిచేస్తాం

దేవరుప్పుల, అక్టోబరు 29 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నారై కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత మూడునెలలుగా పాలకుర్తి నియోజకవర్గాన్ని కాపాడుకుంటున్నానని, పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఝాన్సీ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, నేను టికెట్‌కోసం ఆశించామని, చివరికి ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేనందున ఆమెకోడలు యశస్వినికి టికెట్ ఇచ్చారని, అందులో భాగంగా యశస్విని గెలుపుకోసం కృషిచేయాలని రేవంత్‌రెడ్డి సూచించిన విధంగా వారి ఆజ్ఞను శిరసావహించి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం పోరాడుతామన్నారు. జిల్లా సీనియర్ నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కాసాని ఎర్రయ్య, రవీందర్, మహేందర్‌రెడ్డి, రవినాయక్, రాహుల్ నాయక్, మహ్మద్ సలీం, సోమన్న, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ అత్యవసరం

జనగామ, అక్టోబరు 29 ప్రభాతవార్త : ఆత్మరక్షణకై ప్రతీ ఒక్కరు మార్షల్ ఆర్ట్సలో శిక్షణ పొందడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమని, ముఖ్యంగా అమ్మాయిలకు అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము అన్నారు. జిల్లాకేంద్రంలోని నందనగార్డెన్స్‌లో తెలంగాణ సమురాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జిల్లా సమురాయ్ అధ్యక్షులు విక్రమ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా డీఈవో కె.రాము హాజరై మాట్లాడుతూ శారీరక దృఢత్వంతోపాటు మానసికంగా బలంగా ఉండడానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతాయని, ముఖ్యంగా అమ్మాయిలకు శిక్షణ తప్పనిసరి అనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తదైన సమురాయ్ శిక్షణ రాష్ట్రంలో మొదటిసారి జనగామ జిల్లాలో ప్రారంభం కావడం, ఇంతమంది శిక్షణ పొందడం అభినందనీయమని, మంచి క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తయారు కావడానికి ఇలాంటి శిక్షణలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు జనగామ, బచ్చన్నపేట, నర్మెట,ఎర్రగెల్లపహాడ్ నుంచి వచ్చిన విద్యార్థులతోపాటు నల్గొండ, సూర్యాపేట నుంచి విద్యార్థులు రావడం విశేషమని సమురాయ్ రాష్ట్ర అధ్యక్షులు భీమా ఉదయ్ అన్నారు. మొత్తం 150మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్స్ చంద్రశేఖర్, రవి, పాయం సురేష్, సందేశ్, రవి, సయ్యద్, ఆసిర్‌పఠాన్, అన్సారిక్‌పర్వాన్, రియాజుద్దీన్, వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, వేణుమాధవరావు, చంద్రశేఖర్‌రావు, కృష్ణ, వెంకటేశ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి గీతకార్మికుడి ఆత్మహత్య

రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ గీతకార్మికుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కోమల్ల గ్రామంలో ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికిచెందిన బండిస్వామి(41) గీతవృత్తితోపాటు దినసరి కూలీపనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో పిల్లలు పెద్దవారు కావడంతో కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో తరుచుగా మద్యం సేవించి ఇంటికి వెళ్లడంతో కుటుంబ సభ్యులతో చిన్నపాటి గొడవలు జరిగేవని, మనస్థాపం చెందిన స్వామి శనివారం ఉదయం ఇంటినుంచి గ్రామసమీపంలోని నిర్జీవ ప్రదేశంలో పురుగులమంది తాగి అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికులు గమనించి చికిత్సనిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య రాధిక, కుమారుడు సన్నీ, కుమార్తె చందన ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విలువలతో కూడిన ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య

### -తెలంగాణ సాహిత్య అకాడమి తొలిచైర్మన్ నందిని సిధారెడ్డి

జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త : విలువలతో కూడిన ఆదర్శ మానవతావాది కొలిపాక బాలయ్య అని తెలంగాణ సాహిత్య అకాడమి తొలి చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. కవులు, కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా సమన్వయంలో ఆదివారం స్థానిక ఓంసాయి గార్డెన్స్‌లో కవి రచయిత, విశ్రాంత ఆదర్శ ఉపాధ్యాయుడు కొలిపాక బాలయ్య 85వ జన్మదిన వేడుకలు వారు రచించిన నా జీవనప్రస్థానం, భావ విపంచిక పుస్తకావిష్కరణ,డాక్టర్ పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రెండుపుస్తకాలను డాక్టర్‌నందిని సిద్దారెడ్డి ఆవిష్కరించారు. నా జీవన ప్రస్థానం పుస్తక సమీక్ష పెట్లోజు సోమేశ్వరాచారి, భావ విపంచిక పుస్తక సమీక్ష పానుగంటి రామ్మూర్తిచేశారు. ఈసందర్భంగా డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ విలువలతో బతికిన బాలయ్య లాంటి వాళ్ల ఆదర్శాలకు మనం కట్టుబడి ఉండాలన్నారు. కవిత్వం అందరిని కలుపుతుందని, రాజకీయం అందరిని విడదీస్తుందన్నారు. మనిషి మానవతా వాదిగా ఉండాలి అలాంటి మానవతా వాది బాలయ్య అని సాహిత్యకారులు ప్రతిదానిని ఒక హిత సభగా మార్చుకోవాలని కోరారు. కొలిపాక బాలయ్య 85వ జన్మదినం సందర్భంగా 85మందికి వివిధ రంగాల్లో విశిష్ట పురస్కారాలు అందచేశారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డు ప్రొఫెసర్ బలరాంనాయక్, ఓయూ రిటైర్డు ప్రొఫెసర్ కె.రామకృష్ణ, జి.నరసింహారావు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, డాక్టర్‌పెదిన వెంకటయ్య, నల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, నడికట్టు మహేందర్‌రెడ్డి, జి.కృష్ణ, అయిలా సోమనరసింహాచారి, కోడం కుమారస్వామి, లగిశెట్టి ప్రభాకర్, మహంకాళి రాజేశ్వర్, విజయ్‌కుమార్ బజాజ్, పొట్టబత్తిని భాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొందపెడదాం: ఉద్యమకారులు

## - నవంబర్ 1న ఖమ్మంలో

## తెలంగాణ ఉద్యమకారుల సదస్సు



<u>*పాల్వంచ, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u> వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బొందపెడదామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) జిల్లా కన్వీనర్ మంజూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమనాయకులు గోపగాని శంకర్‌రావు, మల్లెల రామనాథంలు అన్నారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నవంబర్1న ఖమ్మం ట్యాంక్‌బంక్ రోడ్‌లోని బయాసిస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 60 సంవత్సరాల పాటుగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న విధంగా పాలన సాగడం లేదని, తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం కోల్పోయి ప్రాణత్యాగాలు చేసినటువంటి అమరవీరుల కుటుంబాలను, ఉద్యమమే జీవితంగా భావించి కుటుంబాలను వ్యాపారాలను వదులుకొని తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పనిచేసినటువంటి ఉద్యమకారులను కేసీఆర్,బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విస్మరించి కనీస గౌరవాన్ని ఇవ్వకుండా ఉద్యమకారులకు అన్యాయం చేస్తూ వారి జీవితాలను నిర్వీర్యం చేసిందని, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ రాజకీయంగా వారిని అందలమెక్కించి ఉద్యమకారులను వారి సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఆత్మగౌరవాలను దెబ్బతీసే విధంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీలు ప్రవర్తించాయని అన్నారు. టీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు నేడు రోడ్డున పడి కనీసం జీవనాధారం లేక ఎన్నో అవస్థలు పడుతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి బీఆర్ఎస్ పార్టీ దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లినా కనీసం ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించకుండా మేనిఫెస్టోని ప్రకటించిందని, ఉద్యమకారుల ఆవేదనను అర్థం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు గౌరవాన్ని ఇస్తామని250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామని మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలలో ప్రకటించడం జరిగిందని, ఉద్యమకారులు ఉద్యమకారులను పెద్దపీట వేసినటువంటి పార్టీలకు మద్దతు తెలపాలని, అందులో భాగంగానే ఖమ్మంలో నవంబర్ 1వ తేదీన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద సత్యనారాయణ, బుడగం నాగేశ్వరరావు, బొల్లం భాస్కర్, ముస్తఫా, ఎండీ మౌలానా, ఇజ్జగాని రవిగౌడ్, తాళ్లూరి సత్యనారాయణ, కేసుపాక ముత్తయ్య, మురళీకృష్ణ, హుస్సేన్, సురేష్ నాయక్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కొమరం భీం వర్ధంతి వారోత్సవాలు

<u>*జూలూరుపాడు, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u>



కొమరంభీం ఫౌండేషన్ తెల్లం నరసింహారావు దొర ఆధ్వర్యంలో కొమరంభీం వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా భీమ్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆదివాసీ జెండాను ఎగురవేసి గోండు బొబ్బిలి, పులి కొమరంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తిరుగుబాటుతో రగిలిన మహా అగ్నిగోళం కొమరం భీమ్ జీవితం 'జల్ -జంగల్-జమీన్' అనే నినాదంతో దండుకట్టి పోరుబాట సాగించిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమరం భీమ్ ఎక్కడ పీడన ఉంటుందో అక్కడే స్వేచ్ఛా హక్కుల కోసం గొంతుక లేస్తుందని, ఎక్కడ అణిచివేత ఉంటుందో అక్కడే తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు. సోడె శ్రీరామ్, కోడెం సీతాకుమారి, మాజీ ఎంపీపీ బచనచల లక్ష్మయ్య, తెల్లం నరసింహారావు, బూరం రమేష్, తెల్లం మహేష్, వాకదాని వీరభద్రరావు యాదవ్, ఊకే వీరభద్రం, బొర్ర సంజీవ్, లెనిన్, గోపాలరావు, కొమరం భీం ఫౌండేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో వైద్యశిబిరం

<u>*ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*</u>



మండల పరిధిలోని రాచన్నగూడెం గిరిజన గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వైద్యసదుపాయం అందుబాటులో లేని గిరిజన గ్రామాల్లో క్లబ్ ఉచిత వైద్యశిబిరాలు, డయాబెటిక్ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 78 మందికి శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యులు సత్యనారాయణరాజు మందులు అందించారు. క్లబ్ సభ్యులు రంజిత్, జగన్, సర్పంచ్ గణపతి, శరత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బీజేపీ

<u>*పాల్వంచ రూరల్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u>



పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయం నుంచి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికారి ప్రతినిధి చింతల చెరువు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విజయం సాధించాలని అమ్మవారిని వేడుకున్నారు. పాల్వంచ పట్టణంలోని బసవతారక కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కరపత్రాలను పంచుతూ బీజేపీ పార్టీని బలపర్చాలని వేడుకున్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానుపూరి ప్రభాకర్, రాపాక రమేష్, భీమాల్ కుమార్ జైన్, వల్లపు మురళీ యాదవ్, తాటికొండ కల్యాణ్, తోకల నర్సుదాస్, కృష్ణ, సురేష్‌లు పాల్గొన్నారు.

## తక్షణమే విడుదల చేయాలి

<u>*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u> తెలంగాణ అసెంబ్లీ 2023 కోసం సియో కొత్తగూడెం రాజకీయ



వ్యాపార మార్గదర్శనాన్ని గురించి అన్ని ప్రధాన సమస్యలను చూపించడానికి ఉందని, ఈ మానిఫెస్టో ముఖ్యంగా మూడు రాష్ట్ర స్థాయి సమస్యలపై ప్రధాన ప్రాధాన్యం ఇచ్చేదని, దీన్ని వెంటనే విడుదల చేయాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ కొత్తగూడెం స్థితి పబ్లిక్ రిలేషన్స్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ రెహమాన్, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అబ్దుల్ తాజ్, సియో కొత్తగూడెం యూనిట్ ప్రెసిడెంట్ అబునదల్ మంజూర్, మ హ్మద్ ఉమైర్ ఉజ్జామాన్‌లు అన్నారు. ఈ మేరకు వారు ప్రధాన సమస్యలపై ఒక కరపత్రాన్ని విడుదల చేశారు. విద్యాబడ్జెట్‌ను, స్కాలర్‌షిప్‌లను, ఫీరియంబర్స్‌మెంట్‌ను, డిగ్రీ, డైటీ కళావాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ఆర్థికంగా, మానసికంగా యువత బాధల కారణంగా ఆత్మహత్యలు జరుగుతున్నాయని, డిప్లమా, ఐఐటీ కళాశాల విద్యార్థులకు రవాణాను అందించాలని కోరారు.

# మార్పు దిశగా అడుగులు వేయాలి

## - నిర్ణయాత్మక శక్తిగా యువ ఓటర్లు

## - బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్



<u>*పాల్వంచ రూరల్, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u> మూస ధోరణిలో ఓట్లు వేయకుండా కొత్తగూడెం అభివృద్ధి కోసం మార్పు దిశగా ఓటర్లు అడుగులు వేయాలని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన పాల్వంచ మండలంలోని కొత్త సూరారం, పాత సూరారం, రెడ్డిగూడెం, పాండురంగాపురం, తవిశలగూడెం గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినూత్న రీతిలో సామిల్లు వద్ద చెట్లు దుంగలను కట్ చేస్తూ మేషన్ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న చిన్నా, పెద్ద వారితో మాట్లాడారు. సూరారం, పాండురంగాపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందని, బీఎస్పీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కేతిని కుమారి, కోలా మల్లికా, యర్రంశెట్టి రాజేశ్వరి, ముంతాజ్‌లు పాల్గొన్నారు.

## వనమా గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో టీబీజీకేఎస్, టీఆర్ఎస్ శ్రేణులు

<u>*కొత్తగూడెం, అక్టోబర్ 29 - ప్రభాతవార్త:*</u> వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్, టీబీజీకేఎస్ శ్రేణులు పాల్గొన్నారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ ఏరియాల్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికి బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. వనమాకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సబ్బండ వర్గాల గొంతుక ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

**- కూనంనేని సాంబశివరావు**





**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 29 – ప్రభాతవార్త:**
సబ్బండ వర్గాల గొంతుకను చట్టసభల్లో వినిపించేందుకు ఎర్రజెండా ప్రజా ప్రతినిధులేనని, ఈ ఎర్రజెండాను చట్టసభకు పంపాల్సిన బాధ్యతను అన్ని వర్గాల ప్రజలు స్వీకరించాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో విచ్చలవిడి పాలన సాగిందని, పేదల పక్షాన గొంతు విప్పే నాధుడే కరువయ్యాడన్నారు. మందబలంతో అరకొరగా ఉన్న ప్రతిపక్షాల గొంతు నొక్కి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. కుర్చీని పదిలం చేసుకునేందుకు ఇబ్బంది ముబ్బడిగా సంక్షేమ పథకాల పేరుతో మెనిఫెస్టో విడుదల చేశారని, గత రెండు పర్యాయాల పాలనలో సంక్షేమ పథకాల అమలులో చతికలపడిన కేసీఆర్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టి ఏ పథకం అర్హులైన పేదల దరిచేరలేదని, కేవలం గులాబీ దండు జేబులు నింపడానికే పథకాలు ఉపయోగపడ్డాయని ఆరోపించారు. కాశాయ పార్టీతో అంతర్గత ఒప్పందం చేసుకొని కమ్యూనిస్టులను దూరం చేసుకున్నాడని, ఇదే కేసీఆర్ పతనానికి నాంది కానుందని, ఈ దగా కోరు కేసీఆర్‌కు ఇవి చివరి గడియలేనని అన్నారు. ఈ సమావేశంలో సాబీర్‌పాసా, పోటు ప్రసాద్, అయోధ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్, మిర్యాల రంగయ్య, మున్నా లక్ష్మీకుమారి, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, సారయ్య, ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, కర్ణకుమార్‌లు పాల్గొన్నారు.

# రాజకీయ అవసరాల కోసమే పోటీ చేసే వారిని ప్రజలు తరిమికొడతారు

**-రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
25వ డివిజన్ కుమ్మరి బజార్ సెంటర్‌లో కార్పొరేటర్ గొళ్ళ చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 50 మంది యువత, 20 కుటుంబాలు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిలకమర్రి నవీన్, నెల్లుట్ల ఏడుకొండలు, బెందది చంద్రశేఖర్, బి.నర్సింహారావు, వెంకటనారాయణ, జంగనముడి వీరన్న, రమాకాంత్, మెరుగు వెంకటన, ఖాసిం, ఎస్‌కే.కరీ పాషా తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజలకు కనీసం సదుపాయాలు లేని సమయంలో ఇక్కడ కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించడం జరిగింది అని అన్నారు. ఖమ్మం నా ఇల్లు, మీరంతా నా కుటుంబ సభ్యుల వలె భావించి వేల కోట్లతో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు అందించి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఇక్కడకు వచ్చే కాంగ్రెస్ అభ్యర్థి కేవలం రాజకీయ పదవులు, రాజకీయ అవసరాల కోసమే పోటీ చేసి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నడని, ఇలాంటి వాళ్ళను తరిమి కొట్టాలని సూచించారు. జరుగుతున్న ఈ అభివృద్ధిని సాదుకుంటారా సంపుకుంటారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వంకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, అడపా సత్యనారాయణ, గుజ్జరా ప్రసాద్, జీడిమెట్ల వెంకన్న, చింతల రేణుక, ఏపూరి నాగేశ్వరరావు, గార్ల వెంకటేశ్వర్లు, నేలమర్రి రామారావు, కె.నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఎనలేని కృషి చేసింది

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా**

**చుంచుపల్లి, అక్టోబర్ 29 – ప్రభాతవార్త:**
సింగరేణి కార్మికులు, కర్షకుల కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఎనలేని కృషి చేసిందని, సింగరేణి పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్ పార్టీ మరెన్నో సమకూర్చిందని ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మీకు నేనున్నా.. ఎవరైె అధైర్యపడొద్దని, ఇళ్ల స్థలాలు రాని వారిని ఆదుకుంటానని, ప్రతీ కుటుంబానికి న్యాయం చేస్తానని, సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఆదివారం మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్బాద్ పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగరేణి పరిరక్షణ కోసం బీఆర్‌ఎస్ ఎన్నో వసతులను సమకూర్చిందని అన్నారు. సింగరేణి కార్మికులు కర్ష కుల కోసం ఉద్యమాలు చేసి న్యాయం చేశానన్నారు. సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబాలతో తనకు ఎనలేని సంబంధం ఉందని, ఇక్కడున్న ప్రతీ కుటుంబం తనకు తెలుసునని తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఈ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే వందరెట్లు అధిక ఉత్సాహంతో ఛాలెంజిగ్ పనిచేసానతనని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డబ్బు, మద్యంకు ఓట్లు అమ్ముకోవద్దు :

**డీఎస్పీలు వెంకటేష్, రెహమాన్**




**చంద్రుగొండ, అక్టోబర్ 29 – ప్రభాతవార్త:**
ప్రతీ ఒక్కరూ ధైర్యంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని, తొందరపడి డబ్బు, మద్యంలకు ఓట్లను అమ్ముకోవద్దని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌లు అన్నారు. చంద్రుగొండలో ఆదివారం కొత్తగూడెం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నాయని, ప్రతీ ఒక్కరూ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అనుమతి తీసోకుండా ఎలాంటి సభలు, సమావేశాలు జరుపుకోవద్దని అన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, తొందరపడి రాజకీయ పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగి ఓటేస్తే ఐదేళ్లపాటు బాధపడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీనివాస్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి ఎస్సైలు మాచినేని రవి, షాహిన్ , కరుణాకర్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ నుంచి బయల్దేరిన పోలీస్ కవాతు ప్రరధాన సెంటర్ మీదుగా మసీదు నుంచి బస్టాండ్ వరకు కొనసాగింది.



# పోలీసుల కవాతు

**ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త**
ములకలపల్లి మండల కేంద్రంలో పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం పోలీసు కవాతు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం మండలంలో వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు ఎన్నికలు పూర్తయ్యేంతవరకు సమావేశాలు, సభలు, ర్యాలీలు చేయవద్దని సూచించారు. వాటిని చేయాలనుకుంటే పోలీసుల అనుమతి తీసుకోవాలని ప్రజలకు వివరించారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పోలీసు కవాతులో అశ్వారావుపేట సీఐ కరుణాకర్, ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ఎస్సైలు సాయి కిషోర్‌రెడ్డి, రవికుమార్, శ్రీకాంత్, కేంద్ర పోలీసు బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శత్రువును కూడా మిత్రుడిగా చూసుకున్న

**- 40ఏళ్ళ రాజకీయ జీవితం గడిపా**
**- వెంగళరావు సియంగా ఉన్నప్పడే మాది కాంగ్రెస్ కుటుంబం**
**- ప్రతిపక్షాలను కూడా పల్లెత్తుమాట అనలేదు**
**- నావల్ల నష్టం కష్టం వచ్చిందనే పరిస్థితులు లేవు**
**- ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 29 :**
ప్రజాస్వామ్య పద్ధతిలో 40 ఏళ్ళపాటు రాజకీయ జీవితం గడిపానని శత్రువును కూడా మిత్రుడిగా చూసుకున్న సందర్భాలను అధ్యయనం చేసుకొని నెమరువేసుకోవాలని ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వివిధ ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో మాట్లాడుతూ అన్ని వర్గాల ఆశీస్సులు ఉండబట్టే ఈ స్థాయికి వచ్చానని పునరుద్ఘాటించారు. సుధీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నావల్ల నష్టం జరిగిందోనని కష్టం వచ్చిందని చెప్పే పరిస్థితులు లేవన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో మంత్రి హోదాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సందర్భాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. చేతనైర మేరకు ఆయా ప్రాంతాల్లో కావాల్సిన మౌలిక వసతుల కృషి కోసం నా అధికారాన్ని ఉపయోగించాను తప్ప ఎప్పుడు నా స్వార్థం కొరకు ప్రజలను కానీ ప్రతిపక్షాలను సైతం పల్లెత్తు మాట అనలేదన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుంచే తుమ్మల కుటుంబం కాంగ్రెస్‌లోనే వుండిందని గుర్తుపెట్టుకోవాలన్నారు. పదవులు శాశ్వతం కాదని వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయని స్పష్టం చేశారు. నియంతృత్వ అప్రజాస్వామిక పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో తనను స్వచ్ఛందంగా ఆదరిస్తున్నారని కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఈ ఎన్నికల్లో అండంగా నిలబడి నా విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు సాదు రమేష్‌రెడ్డి, పాలకుర్తి నాగేశ్వరరావు, కాటంనేని రమేష్, పట్టాబి, నిరంజన్‌రెడ్డి, స్వామి రమేష్, జంగం భాస్కర్, చావా నారాయణరావు, కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, పోట్ల వీరేందర్, స్వర్ణ రామారావు, దండా ప్రసాద్, వడ్డే సత్యనారాయణ, గోరంట్ల రమేష్, మిక్కిలినేని నరేంద్ర, బాణాల లక్ష్మణ్‌తో పాటు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం, ఖమ్మం నగరంలోని వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# కాంగ్రెస్ పార్టీకి 'కాపు' కాచే సమయం ఆసన్నం

- నాగలి దున్నే మనం పౌరుషం పట్టుదలతో ఉండాలి
- అధికారంలోకి రాగానే కాపు కార్పొరేషన్ ఏర్పాటు
- పది నియోజకవర్గాల్లో అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలి
- ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి, తుమ్మల అభ్యర్థన



**ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 29 :**
కాపులు కాంగ్రెస్ పార్టీకి "కాపు" కాచే సమయం ఆసన్నమయ్యిందని ఖమ్మం, పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం జిల్లా మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాపు సంఘం తోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి బలపరచాలని తద్వారా మద్దతు ఇవ్వడంతో తమ గెలుపుకు దోహదపడుతుం దన్నారు. కాపులు ఎప్పటి నుంచో కాంగ్రెస్ పార్టీని కాపు కాస్తున్న వ్యక్తులని ఇప్పుడు కాపు కాయాల్సిన పరిస్థితి వచ్చిన తరుణంలో పౌరుషం పట్టుదలను పక్కన పెట్టి నాగలిదున్నే సంస్కృతి సాంప్రదాయాలను కలిగి వుండటం అదృష్టం అన్నారు. భవిష్యత్తులో బిసిలకు ప్రాధాన్యత ఉంటుందని సామాజిక వర్గానికి రావల్సిన పదవులను కల్పించడంలో మేము ఇరువురం కీలక పాత్ర పోషిస్తామని సభా ముఖంగా హామీ ఇచ్చారు. కాపు లీడర్లు నాతోనే వున్నారని జబ్బలు చరుచుకొనే నాయకులకు మాటలతో కాకుండా చేతలతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. కులాన్ని రెచ్చగొట్టి వాడుకోవాలని చూస్తున్నవారికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే వుందన్నారు. డిశెంబర్ 10న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని న్యాయబద్ధమైన కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో చేసి చూపిసామన్నారు. మంచి కోసం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవ చేసే అదృష్టం తమకు కలిగిందని వేరే రాజకీయాలు తెలియవని కాంగ్రెస్ పార్టీలో పోటీ చేయడం సంతోషంగా వుందన్నారు. స్వార్థం కోసం అహంకారంతో ప్రజల్ను, ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టే మనస్తత్వం తమది కాదన్నారు.

తొలుత పొంగులేటి, తుమ్మలను ఘనంగా శాలువలతో గజమాలతో సత్కరించారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి భారీఎత్తున తరలివచ్చిన సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా రాష్ట్రనాయకులు శెట్టి రంగారావు, పొదిల రవికుమార్, యడవల్లి కృష్ణ, మహ్మద్ జావీద్, కొత్త సీతారాములు, కల్లూరి సోమనాధం, తాళ్ళూరి హనుమంతరావు, సముద్రాల శ్రీను, కనిశెట్టి నర్సయ్య, నరాల నరేష్, సంపటి నరసింహారావు, గంగిశెట్టి శ్రీనివాసరావు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు పగడాల మంజుల, పసుపులేటి లక్ష్మీప్రసన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, గోవిందు శ్రీనివాసరావు, గోపిశెట్టి వెంకటేశ్వర్రావు, గడల నరసింహారావు, యాస మునీశ్వరరావు, రామిశెట్టి మనోహర్‌నాయుడు , కట్ల రంగారావు, పసుసులేటి దేవేందర్, సముద్రాల సత్యం, పారా సాయిఉదయ్‌కిరణ్, ములగుండ్ల శ్రీహరి, కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థి సిఎం

తెలంగాణలో బీసీల రాజ్యాధికారం
కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తగ్గింది.. దోపిడీ పెరిగింది
విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేత శీలం, దొంగల

**ఖమ్మం,అక్టోబర్ 29, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే సీఎంగా బీసీ అభ్యర్థి ఉంటారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం గొప్ప పరిణామమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ శీలం పాపారావు, బిజెపి కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలో ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా బీసీ ముఖ్యమంత్రి చేస్తానన్న పార్టీ బిజెపి అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ బీసీలను మోసం చేశాయని, జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాడంలో విఫలం అయ్యారు అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ దోపిడీ జరుగుతుందని, తెలంగాణలో కాంట్రాక్టులన్ని ఓసీల చేతుల్లోనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మట్టి గుట్టలు ఇసుక దోపిడీ చేసేది కొంతమంది దోచుకునేది నాయకులే అగ్రకుల నాయకులే అన్నారు. తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో గతంలో తెలంగాణ ఉద్యమాన్ని అణగదొక్కారని, గతంలో తుమ్మల పక్కన ఉన్న వ్యక్తులందరు ఇప్పుడు అజయ్ పక్కనే చేరారు. తుమ్మల, అజయ్ కుమార్ లలో ఎవరకి ఓటు చేసిన ఒక్కటే కనుక ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు తుమ్మల, అజయ్ కుమార్ లు ఏం చేశా రో చెప్పాలని డిమాండ్ చేశారు. మేము ఓటు వేస్తే గెలిచింది మీరు, మీరు మమ్మల్ని కళ్ళల్లో పెట్టుకుని చూడడం కాదు మిమ్మల్ని మేము గుండెల్లో దాచుకుం టున్నాం అందుకే బీజేపీ నాయకుల గెలుపు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, అల్లిక అంజయ్య, దొడ్డ అరుణ, సుగుణ, సరస్వతి, వీరస్వామి, తదితరులున్నారు.



## మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 16, 19వ డివిజన్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు వరద నర్సింహా, సింగు శ్రీను ఆధ్వర్యంలో నగర కాపు సంఘం అధ్యక్షుడు మదూరి పుర్ణచందర్‌రావు, 27వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు వల్లూరి తిరుపతిరావుతో పాటు వారి అనుచరులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆదివారం ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ కొనసాగిస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నం చేస్తోందని, దన్ని చుసి తట్టుకోలేక అభివృద్ధి కొనసాగాలి అన్న ఉద్దేశంతోనే మంత్రి పువ్వాడ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరామని వారు ప్రకటించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో ఖమ్మం నగరం మహా నగరంతో పోటీ పడుతున్నా తరుణంలో అందుకు కృషి చేస్తున్న అజయ్ కుమార్‌కి అండగా నిలవాలని అన్ని డివిజన్ ప్రజలు తీర్మాణం చేయడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత అయిన పువ్వాడ అజయ్‌కుమార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, వంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మందడపు వెంకటేశ్వరరావు, సింగు శ్రీనివాస్, అచ్చయ్య, సుంచు వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, సురేష్, నర్సింహారావు, రాయల తిరుమలరావు, ఉపేందర్, కత్తోరోజు శ్రీనివాస్ చారి, జమలాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గతం మర్చిపోకు తుమ్మల




- తడిగుడ్డతో గొంతు కోస్తావు
- ప్రజల కష్టసుఖాల్లో ఉంటున్న..
- పువ్వాడ అంటేనే అభివృద్ధికి చిరునామా

**రఘునాథపాలెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త**
రాజకీయాల్లో శాశ్వత శత్రువులు శాశ్వత మిత్రులు ఉండరనే నానుడి దోరణి మర్చిపోవద్దని కేవలం తన పదేళ్ల రాజకీయ ప్రస్థానంలో నేనేంటో ప్రజలకు తెలుసని పువ్వాడ అంటేనే అభివృద్ధికి చిరునామ అని ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి సిట్టింగ్ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నియోజకవర్గం పర్యటనలో భాగంగా వివిధ గ్రామాలు,తండాలు, కాలనీల్లో విస్తృతంగా ఓటర్లను కలుసుకొని ఈ ఎన్నికల్లో తనకు విజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు. తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పై ఘాటు వాక్యలు చేస్తూ గతం మర్చిపోవద్దని రాజకీయాల్లో వున్నా కాబట్టి వ్యక్తి గత దూషణలు అహంకారంతో మాట్లాడుతున్న దోరణి మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తనది ప్రజల కష్టసుఖాల్లో వుంటూ పాలుపంచుకుంటున్న నైజం అని నీ మాదిరి తడిగుడ్డతో గొంతుకోసే రకం కాదని పేర్కొన్నారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణ చూడలేక బ్రహ్మాస్త్రాలు ప్రయోగించడం అసందర్భ ప్రేలాపనలతో ప్రజలను మభ్య పెట్టొదన్నారు.

అజయ్‌ను చూస్తే ఎందుకంత ఉలుకని పేదవాడినుండి ధనవంతులు నివసించే అన్నీ ప్రాంతాలు అభివృద్ధి చేశానన్నారు నాటి రఘునాథపాలెం గ్రామంగా ఉండేదని తన హయాంలో మండలం ఏర్పడిన తరువాత మండలంలా లేదని క్రమంగా ఖమ్మం నగరంలో కలిసిపోతుందన్నారు.

శివారు ప్రాతంలో సైతం భూముల విలువ విపరీతంగా పెరిగాయని కనీసం 5 ఏళ్లు ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో కనీసం జింకలతండాకు రోడ్డుకూడా కేటాయించలేదని గుర్తుచేశారు.

తొమ్మిదిన్నర ఏళ్ల ప్రభుత్వ హయాంలో కరువు లేదు కర్ఫ్యూ లేదని ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ,పార్టీ అనుబంధ సంఘుల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ డివిజన్‌లో కాంగ్రెస్ ఖాళీ

-పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరం 15వ డివిజన్ నుండి భారీ సంఖ్యలో వలసలు బీఆర్ఎస్‌లోకి చేరాయి. డివిజన్‌లోని అలిపురం, కొత్తగూడెం నుండి 150 కుటుంబాలు ఆదివారం నాయకుడు భీరెడ్డి నాగచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి నిరోధకులను రానున్న ఎన్నికల్లో ఒడిస్తాం అని, బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గడిచిన 10 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని, కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే నేడు రైతులు, ప్రజలు, కార్మికులు సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కి అండగా ఉండి శక్తి వంచన లేకుండా పని చేసి అజయ్‌కుమార్‌ని గెలిపించుకుని కేసీఆర్‌కి కనుక ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుడా చైర్మన్ విజయ్ కుమార్, భీ రెడ్డి నాగచంద్రా రెడ్డి, జిల్లా యువజన నాయకులు గాదె అనిల్ కుమార్, రావూరి రాజేష్, మొరిమేకల కోటయ్య, మొరిమేకల నాగేశ్వరరావు, బొమ్మశెట్టి లక్ష్మీనర్సయ్య, పొట్ట గోపి, వట్టికోట దగ్గయ్య, సత్తి గోపాల్‌రావు, పర్వత సైదులు తదితరులు పాల్గొన్నారు.




# చిత్తశుద్ధి లేని రాజకీయ పార్టీలు

**-ఆదివాసీల చట్టాల అమలులో పార్టీల వైఖరి వెల్లడించాలి**

**-ఆదివాసీ సంఘాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*

అన్ని పార్టీల మ్యానిఫెస్టోలో 5వ షడ్యూల్ ప్రాంతానికి సంబంధించిన ప్రత్యేక అంశాలు లేకపోవడం వల్ల ఆయా రాజకీయ పార్టీలకు ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి లేదని, ఆదివాసీ చట్టాల అమలులో రాజకీయ పార్టీల వైఖరి వెల్లడించాలని ఆదివాసీ సంఘాల జేపీసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం తోగ్గూడెం సమ్మక్క సారక్క గుడి వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీ సంఘాల జేపీసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయని ఈ ఎన్నికలు అత్యంత కీలకం అని అన్నారు. ముందుగానే రాజకీయ పార్టీలు ఆదివాసీ చట్టాల అమలులో వారి వైఖరి వెల్లడించాలన్నారు. రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు కల్పించిన చట్టాలు అమలు నోచుకోవడం లేదన్నారు. ప్రతి గ్రామంలో సమావేశాలు నిర్వహించి చైతన్యం చేయాలన్నారు. నూతనంగా కొత్త కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల ఆదివాసీల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. జేపీసీ జిల్లా చైర్మన్ వాగబోయిన చంద్రయ్య, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సర్ప కోటేశ్వరరావు, కొమురం అనిల్‌కుమార్, వజ్జ జ్యోతిబసు, వాగబోయిన శ్రీను, పాల్వంచ శ్రీను, కోరం కృష్ణ, రమేష్, పవన్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవి కుమార్, సాంబశివరావు, ముత్తయ్య, పూనెం నాగరాజు, సురేష్, వెంకటరమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*



మణుగూరు మండలం పీవీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నందు ప్రముఖ కాంట్రాక్టర్ వేముల శ్రీనివాసరావు కుమార్తె సాయి భావన, సాయి కృష్ణ నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధువరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*




మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఆదివారం ఆదర్శనగర్‌కు చెందిన పరమ ప్రణయ్, మేర సాయినిఖిల్‌లతోపాటు మరికొందరు యువకులు, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అందరికి గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*

మణుగూరు మండలం పీవీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నందు ప్రముఖ కాంట్రాక్టర్ వేముల శ్రీనివాసరావు కుమార్తె సాయి భావన, సాయి కృష్ణ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల శంకర్, టీవీ సుబ్బారెడ్డి, పల్లపు తిరుమలేష్, మిట్ట జీవరత్నం, ఎంకేఎం రాజు, సురెడ్డి బుల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పల్గొన్నారు.



## హస్తం గూటికి 50 కుటుంబాలు


*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*



మణుగూరు మండలంలోని కొత్తమల్లెపలి గ్రామానికి చెందిన 50 కుటుంబాలకు చెందిన వారు బీఆర్ఎస్ పార్టీని వీడి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవీ రావు, గుండగాని నాగేశ్వరరావు, వి.వెంకట్రావ్‌గౌడ్, ఎంకేఎం రాజు, సామా శ్రీనివాసరెడ్డి, బల్లెం సురేష్, నర్సింహా, హరిశంకర్, తమ్మిశెట్టి సాంబ, కటుకూరి శ్రీనివాసరావు, సాంబ, రవి, సాయి, రవిబాబు, మహేష్, కృష్ణారావు, ప్రసాద్, కిరణ్, తరుణ్, రాములు, పవన్, ప్రవీన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం మండల ఉపాధ్యక్షుడిగా గంగరాజు నియామకం

*అశ్వాపురం,అక్టోబర్29,ప్రభాతవార్త.*



బిసి సంఘం మండల ఉపాధ్యక్షుడిగా మల్లెలమడుగుకు చెందిన అండెం గంగరాజును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు నియామకపు పత్రాన్ని అందజేశారు.ఆదివారం బూర్గంపాడు మండలంలోని సారపాకలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిసి సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉపాధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన జిల్లా కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి,పినపాక నియోజకవర్గ ఇంచార్జి నిదానపల్లి బాలకృష్ణ,మండల అధ్యక్షులు దాసరి సాంబ,మండల మహిళా అధ్యక్షురాలు బెల్లపుకొండ అనిత,మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు,బిసి నాయకులు గోవిందు వెంకటేశ్వరరావు,కేశగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా కారు ప్రచారం

*అశ్వాపురం,అక్టోబర్29,ప్రభాతవార్త.*



పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండలకేంద్రంలోని 155బూత్ ఇంచార్జి షేక్ నయీమ్ ఆధ్వర్యంలో కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అశ్వాపురం గ్రామశాఖ అధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ,ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ సత్తార్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమర్,కార్యదర్శులు షేక్ అబ్దుల్ అజీజ్,షేక్ అబ్దుల్ వహీద్,షేక్ అబ్దుల్ నజీమ్,షేక్ సాదిక్ పాషా మరియు బూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కొమరం భీం కు ఘన నివాళి

*పినపాక, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

కొమరం భీం వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ ఆదివాసీ సంఘా నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలో కొమరం భీం విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం నిజాం సర్కారుపై పోరాడిన గిరిజన పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. కొమరం భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కులను సాధించడానికి ప్రతి గిరిజనుడు నడుం బిగించాలన్నారు. ఏజెన్సీలో గిరిజనుల హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు దుబ్బ గోవర్ధన్, నర్సింహారావు, రమేష్, రాము, వాసు, శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.






# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన

## ఎన్నికల ప్రచారంలో హరిప్రియ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఉమ్మడి రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి అనే ఊసే లేదని తెలంగాణ ఆవిర్భవించాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందడుగే వేశారని ఫలితంగా గ్రామాల రూపరేఖలే మారిపోయాయని ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో బాగంగా మండలంలోని పోలారం, మర్రిగూడెం తదితర గ్రామాలు, తాండాలలో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, మ్యానిఫేస్టోను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల



అభివృద్ధే లక్ష్యంగా రూ.లక్షల కోట్లను అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇల్లెందు ఏజెన్సీ ప్రాంతంలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లిన రోడ్లు, నీళ్లు, ఆకుపచ్చని వాతావరణంలో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. వృద్ధ, వితంతు, వికలాంగులకు అందిస్తున్న ఫించన్లు, రైతులకు రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు ఎంతగానో దోహదపడటమే కాకుండా రైతు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగాడని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇల్లెందు



మండలంలోని ప్రతి గ్రామం, తాండా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల వేల మాయమాటు చెబుతూ ఓట్ల కోసం తిరుగుతుంటారని అటువంటి వారికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్డీ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందుతున్నందునే భారస పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ పాల్గొన్నారు.

## జేకే5 ఓసీని సందర్శించిన డైరెక్టర్...



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్29, ప్రబాతవార్త:

జేకే5 ఓసి ప్రాంతాన్ని సింగరేణి ప్రాజెక్టు అండ్ ఫ్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగ అయన ఓసీ నుంచిరోజువారి వస్తున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాసింగ్ లోడింగ్ వంటి అంశాలను స్ధానిక జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలసుకున్నారు. అనంతరంఅయన మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యన్ని సాధించేందుకు ఏలాంటి అవరోదాలు లేకుండాచూసుకోవాలన్నారు. ఉద్యోగలు, కార్మికులుసమిష్టిగా కృషి చేస్తు మ్యాన్ పవర్, యంత్రాలను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యాక్రమకంలో ఓసీ ప్రాజెక్టు అధికారి బొల్ల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, చిన్నయ్య, ఆంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరేష్, అధికారులు పాల్గొన్నారు

## నిరుపేద దళితుడి మృతికి పలువురి ఆర్థిక సహాయం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

పట్టణంలోని 16వ వార్డుకు చెందిన నిరుపేద దళితుడైన గుర్రం బిక్షం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. సుతారి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న బిక్షం అనారోగ్యంతో చాలాకాలంగా మంచానికే పరిమితమవ్వడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో బిక్షం మృతి చెందడంతో పట్టణంలోని పలువురు ఆయన కుటుంబానికి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ రూ.5వేలు, స్థానిక కౌన్సిలర్ గిన్నారపు రజిత రూ.2వేలు, సామల రవితేజ రూ.1వేయిని దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గుర్రం బిక్షం మృతి పట్ల మాజీ మున్సిపల్ వైస్



ఛైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆయన కుటుంబ సభ్యులకు రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఇంఛార్జ్, టీఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు మేకల శ్యాం, ఎస్సీ సెల్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్, పాలడుగు రాజశేఖర్, తుంగపల్లి మహేశ్, గరికపాటి సంజీవరావు, కుక్కరాము, ఈదులముత్తయ్య, చేగూర్తిప్రభాకర్, పాల్గొన్నారు.

## ఇల్లందులో విజిలెన్సువారోత్సవాలు

ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్29, ప్రబాతవార్త:

నేటి నుంచి నవంబర్ 5 తేది వరకు విజిలెన్సు వారోత్స వాలు ఆవగాహన కార్యాక్రమాలను నిర్వహించ న్నుట్లు జీఎం ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, అవినితీ రహిత సింగరేణి సంస్థగా సింగరేణికి ప్రత్యేక గుర్తింపు తీసుకోని వచ్చేందుకు కార్మికులు, అదికారులు



కృషి చేయాలన్నారు. అవినితీని అరికట్టేందుకు, కార్యాలయల వద్ద సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ వంటి పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైన అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కార్మికుల, ఉద్యోగుల దృష్టికి వస్తే తక్షణమే మా దృష్టికి తీసుకోని రావాలన్నారు. ఫిర్యాదు చేసివారివివరాలు రసహ్యంగా ఉంచుతామన్నారు. విజిలెన్సు విభాగం రిక్యుట్రీమెంట్, కోనుగోలు, సివిల్, బొగ్గురవాణ, ఇసుక, ఓబి తదితర వాటి పై నిఘాఉంటుందన్నారు. వీటిలో ఏలాంటి అవకతవకలు జరగకుండా చూస్తుంటారన్నారు. ఇదిఇలా ఉండగ ఈ విజిలేన్సు వారోత్స వాలను విజయవంతం చేయాలని అధికారులకు, కార్మికులకు పిలుపు నిచ్చారు.

# దేవాదుల ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి తీసుకువస్తాం

-తుంగతుర్తి సమరశంఖరామంలో సిఎం కెసిఆర్ వరాలు

-తెలంగాణలో మూడోసారి జరిగే ఎన్నికల్లో పార్టీల వైఖరి, చరిత్రను ఓటర్లు పరిశీలించుకోవాలి

-గతంలో తుంగతుర్తిలో గోదావరి జలాలు రావాలంటే అనే నినాదాలు గోడలపై కనిపించేది

-తుంగతుర్తి పోరాటాల గడ్డ కరువు ప్రాంతంగా మారింది

-నేడు తుంగతుర్తిలో ఒక్క వానపడితే అన్ని చెరువులు జలకళను సంతరించుకున్నాయి

తుంగతుర్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

దేవాదుల ప్రాజెక్టు నీటిని నియోజకవర్గానికి తీసుకవస్తామని సిఎం కెసిఆర్ అన్నారు. తుంగతుర్తి సమరశంఖరామంలో ఆదివారం సిఎం కెసిఆర్ వరాల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో మూడోసారి జరిగే ఎని న్నికల్లో పార్టీల వైఖరి, చరిత్రను ఓటర్లు పరిశీలించుకోవాలన్నారు. గతంలో తుంగతుర్తిలో గోదావరి జలాలు రావాలంటే అనే నినాదాలు గోడలపై కనిపించేదని






పేర్కొన్నారు. తుంగతుర్తి పోరాటాల గడ్డ కరువు ప్రాంతంగా మారిందన్నారు. కాళేశ్వరంతో గోదావరి జల్లాలను పట్టుబట్టి తెచు క్కోవడంతో లక్ష20వేల ఎకరాలు సాగులోకి వచ్చాయన్నారు. బునాది కాని కాల్వలను వెడల్పు చేసి బస్వాపురంకు అనుసంధానం చేసి మోత్కూర్, అడ్డగుడూరు మండలాలకు నీరు అందిస్తామన్నారు. దీంతో నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు.

ఎన్నికలు రాగానే వివిధ పార్టీల నాయకులు ప్రజల ముందుకు వస్తారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ వంచించి రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తెలంగాణ ఇవ్వలేదు అన్నారు. కెసిఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో.. అని పోరాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని ఆయన సేవలను మర్చిపోవద్దన్నారు. ఆయనను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా దళితబంధు వర్తింపచేసేలా కృషి చేస్తామన్నారు. దేవాదుల నీరు తుంగతుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో అందేలా, బస్వాపురం ప్రాజెక్టు నుండి నీరు అందేలా బునాది కాని కాల్వను వెడల్పు చేయించి మోత్కూరు, అడ్డగూడురుకు నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గంలో కాళేశ్వరం జలాలతో లక్ష20వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. చెరువులు జల కళను సంతరించుకున్నాయన్నారు. పోరాటాల గడ్డ తుంగతుర్తి నియోజకవర్గమన్నారు. అందరికి స్ఫూర్తిదాయకం కావాలన్నారు. సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఇందులో కాంగ్రెస్ చేసింది ఏమి లేదన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఆత్మబలిదానాలు పాల్పడి కేసులు, జైళ్లకు వెళ్లిన సంఘటనలను ముఖ్యమంత్రి కెసిఆర్ గుర్తు చేశారు.

## అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:



పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యకై ప్రాణాలను సైతం అర్పించిన అమర వీరుల త్యాగాలను ఎన్నటకీ మరువలేమని న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు తుపాకుల నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుంచి 9తేదీ వరకు అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభలను ప్రతి ఒక్కరూ విజయవతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భూమి కోసం భూక్తికోసం, పేద ప్రజల విముక్తి కోసం పోరాటాలు నిర్వహించి అసువులు బాసిన అమరుల ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి సారంగపాణి, రామిశెట్టి నర్సింహారావు, గూళ్ళ సదయ్య, తేజావత్ లాలు, మండల వెంకన్న, మంగలత పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలి

<u>దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :</u>

ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని, ఐకమత్యంతో ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందే అవకాశం ఉంటుందని మండల ఫోటో గ్రాఫర్స్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్ ఓ ప్రకటనలో కోరారు. ఆదివారం స్థానిక మండల పరిదిలోని పట్వారిగూడెం రైతువేధికలో జరిగిన ఆ సంఘం నూతన కమిటీ కార్యవర్గ ఎన్నికలో అధ్యక్ష ,కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా నల్లపు ప్రభాకర్, కార్యదర్శిగా కుంపటి సత్యం, కోశాధికారిగా గండికోట వేణు లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఫోటో గ్రాఫర్ భీమా సౌకర్యం పొందాలని, అలాగే ప్రభుత్వ పధకాలను కూడా పొందాలని కోరారు. అందుకోసం యూనియన్ కష్టపడుతుందని ,సభ్యులు సహకరించాలని కోరారు. ఒకప్పుడు యూనియన్ అంటే ఆర్ధిక



భరోసా లేదని నేడు ఆర్ధికంగా బలంగా యూనియన్ ఉందన్నారు. ఇందుకు శ్రమించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఫోటో గ్రాఫర్లు రోజు రోజుకి క్రొత్త టెక్నాలజీపై ఆధారపడి ముందుకు సాగాలని, పెరుగుతున్న ఆధునికరణతో పాటుగా పోటో గ్రాఫర్ కూడా టెక్నికల్‌గా స్కిల్స్ పొందాలని సూచించారు.

అందుకు ప్రభుత్వం ద్వారా రాయితీ ఋణాలు అందించాలని , నిరుపేదలైన వారిని ఆదుకోవాలని కోరారు.యూనియన్‌లో క్రొత్త సభ్యులు చేరాలని, క్రొత్తవారికి కూడా అవకాశాలు ఇచ్చినప్పుడే మరొకరికి చేయూత ఇవ్వగలుగుతామని అన్నారు. వృత్తి లో ఎవరైనా ఆర్ధికంగా వెనుకంజలో ఉన్నవారిని సంఘం ఆధుకుంటుందన్నారు. ఇంతటి పెద్దయూనియన్ గా ఎదగడానికి వెనుక ఉన్న యూనియన్ పెద్దలందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు, జిల్లా అధ్యక్షులు కీసర సుదాకర్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మారుతీ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ట్రెజరర్ అనిల్, మండల కార్యదర్శి కుంపటి సత్యం,కోశాధికారి గండికోట వేణు,గౌరవ అధ్యక్షులు శోభన్ రావు,నల్లగట్ల సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యం నింపేందుకే ఫ్లాగ్‌మార్చ్: డిఎస్పీ

<u>అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త</u>

నవంబరు 30 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మేమున్నామనే భరోసా కల్పించటానికి పోలీస్ – కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించటం జరిగిందని పాల్వంచ డిఎస్పీ, నియోజకవర్గ పోలింగ్ నోడల్ అధికారి వెంకటేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్‌తో కలిసి 30 మంది సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రానున్న ఎన్నికలలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండాప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పోలీస్ –



సాయుధ బలగాల పహారా ఉంటుందని, సమశ్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలియజేశారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తమకు సహకరించాలని,అనవసరమైన గొడవలు సృష్టించి ఇబ్బందులు పడవద్దని హెచ్చరించారు.

సభలు, ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించాలనుకునే రాజకీయ పార్టీలు తప్పని సరిగా రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్, కరుణాకర్‌లు, ఎస్సైలు షాహినా, రవి, సాయికిషోర్, సందీప్, శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అందరికి సంక్షేమ ఫలాలు: నామా

## మెచ్చాను మరోసారి ఆశీర్వదించండి

<u>అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:</u>

రాష్ట్రంలో రాజకీయలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జరిగిన బిఆర్ఎస్ మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. నిరంతరం రైతు కోసం ఆలోచించే నాయకుడు మన కెసిఆర్ అని ఈ క్రమంలో రైతుబంధు, రైతుభీమా,



రుణమాఫీ ఇలా ఎన్నో అందిస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు మన రాష్ట్రంలో అమలౌతున్నాయని పేర్కొన్నారు. ఇదే క్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి ప్రజల ఆశీర్వాదం పొందేటట్లు చేసి మన నాయకున్ని మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫోస్టోను గడప గపకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత మనందరిపై



ఉందన్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మన మెచ్చా నాగేశ్వరరావును మరోసారి గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఈ నెలరోజులు ప్రతీ ఒక్కరూ పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

## పిఓ, ఎపిఓ శిక్షణా సమావేశ ఏర్పాట్లపై సూచనలు

<u>అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:</u>

ఎన్నికల సామగ్రిని భద్రపరిచే స్ట్రాంగ్‌రూమ్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్, అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంబాబు ఆదివారం తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా అశ్వారావుపేటలో రెండు రోజుల పాటు పిఓ, ఎపిఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు సంబంధించి విధి విధానాలపై సిబ్బందికి ఆయన సూచనలు, సలహాలు అందజేశారు. ఇదే క్రమంలో సంబంధిత సిబ్బంది అందరూ తప్పని సరిగా



ఎన్నికల నియమావళి ప్రకారం హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## ఎన్నికల పై పోలీస్ కవాతు

<u>దమ్మపేట రూరల్,అక్టోబర్ 29 ప్రభాతవార్త :</u>

నవంబర్ 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో పౌరులందరూ స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎసిపి వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట సిఐ కరుణాకర్‌లు కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ములకలపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట పోలీస్ స్టేషన్ల పరిదిలోని పోలీస్ యసై లు ,సిబ్బంది ,సిఆర్‌పిఎఫ్ అధికారులు,సిబ్బందితో కలిసి పట్టణంలో కవాతు నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పట్టణ శివారు వరకు రోడ్డుకు ఇరువైపులా తమ సిబ్బందితో ,ఆయుధాలు ధరించి కవాతు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడారు. వచ్చే ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, మధ్యం,డబ్బు వంటి ఎటువంటి ప్రతోభాలకు గురికాకుండా పూర్తి ప్రజాస్వామ్య తరహాలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలకొకసారి ఎన్నుకునే ప్రజా నాయకుల పట్ల ప్రజలు విజ్ఞానంతో ఆలోచించాలని, ఓటు విలువ తెలియని నిరక్షరాస్యులకు అక్ష్యరాస్యులు తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి వివాదాలకు తావియ్యకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అదే విదంగా వాహనాలలో తమ స్వంత నగదును తీసుకువెళ్ళే సమయంలో పూర్తిగా సంబంధిత ఆధారాలను పోలీస్ చెక్‌పోస్టుల వద్ద అధికారులుకు చూపాలని కోరారు. లేనిఎడల అట్టి నగదును పోలీస్ పరిధిలోకి తీసుకోబడుతుందన్నారు. క్రమశిక్షణ గల పౌరులుగా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలని అందుకు పోలీస్ అన్ని సమయాలలో అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాల్వంచ ఎసిపి వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట సిఐ కరుణాకర్,ములకలపల్లి యసై సాయికిషోర్ రెడ్డి,దమ్మపేట యసై రవికుమార్,అశ్వారావుపేట యసై శ్రీకాంత్, దమ్మపేట రెండవ యసై సీమా,సిఆర్‌పిఎఫ్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ తదితరులు ఉన్నారు.

## ఫోటో గ్రాఫర్‌కు ఆర్ధిక వితరణ



<u>దమ్మపేట రూరల్,అక్టోబర్ 29 ప్రభాతవార్త :</u>

ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూ ప్రమాదవశాత్తు వెన్నెముక వ్యాధికి గురికాబడి కుటుంబ పోషణ భారమైన ఫోటో గ్రాఫర్ పెంటయ్య కుటుంభానికి రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం 10వేల రూపాయల ఆర్ధిక చెక్కును అందించి కుటుంభానికి బాసటగా నిలిచారు. దమ్మపేట మండల ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లపు ప్రభాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల నరసింహారావు హాజరయ్యారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కీసర సుదాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో వివాహశుభకార్యాలకు ఫోటోలు తీసిన దమ్మపేట మండలం పట్వారిగూడెం నివాసి పెంటయ్య నేడు నడవలేని స్థితిలో ఉండి జీవనం కష్టంగా మారిందని తెలుసుకన్న వెంటనే రాష్ట్ర యూనియన్ ఇచ్చిన ఆదేశాను సారం ఆర్ధికంగా చేయూతనివ్వడం జరిగిందన్నారు. ప్రతి ఫోటో గ్రాఫర్ కూడా అసోసియోషన్ లో తమ సేవలను అందించిన వారే గనుక వారు ఆపదలో ఉన్నప్పుడు యూనియన్ వారిని ఆదుకుంటుందని మరొక్క సారి నిరూపించామన్నారు. కుటుంబ యజమాని భాదలో ఉన్నప్పుడే యూనియన్ అవసరం కోసం ఎదురుచూపులు చూస్తారని, ఆసమయంలో వారిని పట్టించుకోకుండా వదిలివేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారుతీ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,ట్రెజరర్ అనిల్, మండల కార్యదర్శి కుంపటి సత్యం,కోశాధికారి గండికోట వేణు,గౌరవ అధ్యక్షులు శోభన్ రావు,నల్లగట్ల సత్యంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పునః నిర్మాణంలో విశేష కృషి చేసిన బీఆర్ఎస్

## బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా విస్తృత ప్రచారం

*కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం పునః నిర్మాణంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి ఫలితంగానే నేడు అనతికాలంలోనే తిరుగులేని ఫలితాలను సాధించిందని మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సింగరేణి ఎంపీపీ మాలోత్ శంకుతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్‌నాయక్‌లు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండల పరిధిలోని చీమలపాడు పంచాయితీలో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్ధి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పునః



నిర్మాణాన్ని ఒక పవిత్ర యజ్ఞంగా నిర్వహించిందన్నారు. నిజాయితీతో, నిబద్ధతతో, నిరంతర మేధోమధనంతో అవిశ్రాంతంగా శ్రమించి విధ్వంసమైపోయింది. తెలంగాణను విజయవంతంగా వికాసపథం వైపు నడిపించిన ఘనత కేసిఆర్‌కి దక్కుతుందన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు ఎరిగిన ప్రభుత్వం కనుక, దానికి అనుగుణంగా అన్ని రంగాలను ప్రక్షాళన చేసి అనతికాలంలోనే తిరుగులేని ఫలితాలను పేర్కొన్నారు. అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్దానంలో నిలబెట్టింది. దార్శనిక, దృక్పథంతో, పారదర్శక విధానాలతో అభివృద్ధిలో, సంక్షేమంలో కొత్త పుంతలు తొక్కింది. తెలంగాణ ఆచరిస్తుంది. దేశషం అనుసరిస్తుందనే దశకు చేరుకొని దశాబ్ది ముంగిట నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, స్దానిక సర్పంచ్ మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, జడల కళ్యాణ్, గ్రామ శాఖ అధ్యక్షులు స్వామి, స్దానిక నాయకులు అజ్మీర బిక్కులాల్, చెన్నయ్య, సయిందు, మాలోత్ భవసింగ్, కళ్యాణ్, అజ్మీర చంటి, బానోత్ సాయిరాం, రమేష్, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని రాజకీయ జీవితం ఆశీర్వదించి గెలిపించండి

## - ఎన్నికల నోటిఫికేషన్‌లోపే పథకాల నిధులు విడుదల చేయండి - ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

ఆరు పరా ్యయాలుగా ప్రజాప్రతినిధిగా ఎని ్నకై మచ్చలేని రాజకీయ జీవితం గడిపానని రానున్న ఎన్నికల్లో హుజూర్‌నగర్ శాసనసభ్యుడిగా మరోసారి గెలిపించాలని నల్లగొండ పార్లమెంట్ సభ ్యలు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం సాయంత్రం నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి, ఫత్తేపురం, నేరేడుచర్ల పట్టణానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజలే నా కుటుంబసభ్యులు, ప్రజలకే నా జీవితం అంకితం అని ఈ ప్రాంతంలో వెలుగులు నింపడానికి తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, దళితబంధు, గృహలక్ష్మి తదితర పథకాలకు సంబంధించిన నిధులు నవంబర్ 3లోగా విడుదల చేయాలని కోరారు. కానీ దానిని అధికార పార్టీ నేతలు దారుణమైన అబద్ధాలతో తనపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంసాధించి రానున్న రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నిక అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు, ఇండ్లులేని ప్రతి ఒక ౖరికి 100 గజాల ఇంటిస్థలంతోపాటు రూ.5లక్షలు, వ్యవసాయకూలీలకు రూ.12 వేలు, వరి పంట కి ్వంటాకు రూ.500 బోనస్, అర్హులైన ప్రతి మహిళకు రూ.2500ల పెన్షన్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, 2200 యూనిట్లలోపు విద్యుత్ ఉచితం తదితర పథకాలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

గత ఉప ఎన్నికల్లో శాసనసభ ్యడిగా ఎన్నికైన శానంపూడి సైదిరెడ్డి 4 సంవత్సరాల్లో ఈ ప్రాంత ప్రజలకు నరకమైన పాలన చూపించారన్నారు. దళితులకు, గిరిజనులకు భూపంపిణీ జరగలేదు కానీ ఎమ్మెల్యే మాత్రం 300 ఎకరాలు కబ్జా చేశారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ కాం ట్రాక్టర్‌తో కమీషన్లతో సంపాదించిన డబ్బుతో ఎన్నికల్లో గెలుపొందడానికి ప్రయత్నం చేస్తాడని డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ ్చలకూరి ప్రకాష్, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, ఎంపిపి భూక్య గోపాల్, సర్పంచ్ మాలోతు మోతీలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, సర్పంచ్ కొడిద మనోజ్, నాయకులు కట్ట కృష్ణారావు, సప్పిడి నాగిరెడ్డి, ఎలంచెరువు రవీందర్‌రెడ్డి, ఎరగాని నాగన్న, పాండునాయక్, చింతమళ్ల సైదులు, గజ ్జల కోటేశ్వరరావు, కొడాలి భాస్కర్‌రావు, కిరణ్, వల్లంశెట్ల కృష్ణయ ్య, గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాలన, అభివృద్ధిని చూసి గెలిపించండి

## - ఎమ్మెల్యే సైదిరెడ్డి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్వచ్ఛ పాలన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. ఆదివారంనేరేడుచర్లలో బిఆర్ఎస్ పారీ ్ట కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్ కలిగిన నాయకుడని కొనియాడారు. ఈనెల 31న హుజూర్‌నగర్‌లో జరిగే ముఖ్యమంత్రి ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే విధంగా ప్రచారంనిర్వహించి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సభతో హుజూర్‌నగర్‌లో మరొక పార్టీ చెప్పుకోవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాబోయే ఎన్నికల్లో ప్రజలకు అందించనున్న నూతన పథకాలు మేనిఫెస్టోను ఇంటింటికి చేరవేయాలన్నారు. రైతుబంధు, దళితబంధు, బిసిబంధు లాంటి అద్భుత పథకాలు ప్రపంచంలో ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కా

ర్డు కలిగిన ప్రతి మహిళకు రూ.3వేల పెన్షన్, రూ.400లకే గా ్యస్ సిలిండర్, రూ.2 వేల నుండి రూ.5వేల వరకు పెన్షన్, రూ.10 వేల నుండి రూ.15వేల వరకు రైతుబంధు పెంపు, సన్నబియ్యం, కెసిఆర్ బీమా పథకం తదితర అంశాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. అక్కడ సీట్లు అమ్ముకున్నడబు ్బలతో ఇక్కడ నాయకులను గొర్రెల్లా కొనుగోలు చేస్తున్న నాయకత్వం కావాలో, అర్ధరాత్రి తలుపు తట్టినా సహాయం అందించే నాయకత్వం కావాలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. కెసిఆర్ ఏ మాట చెప్పినా అమలు చేస్తాడని ఇది ప్రజలు ఎరిగిన సత్యమన్నారు. మాయమాటలు నమ్మితే ప్రజలు మోసపోయే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అంతకుముందు మండలంలోని దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి పేరు మీద గ్రంధాలయ అభివృద్ధికమిటి చైర్మన్ గుర్రంమార్కండేయులు ప్రత్యేకంగా తయారు చేయించిన ఎన్నికల ప్రచారం పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అరబండి సురేష్‌బాబు, కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మత ్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీను, కౌన్సిలర్లు బాషా, సాయి, గ్రంధాలయ చైర్మన్ గుర్రంమార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత ్తలూరి సైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, కరీముల్లా, వెంకన్న, నారాయణ, రాజేష్, చం ద్రయ్య , వెంకటరెడ్డి, మారయ్య, శ్రీను తదితరులున్నారు.




## మదన్‌లాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



*కొణిజర్ల,అక్టోబర్28,ప్రభాతవార్త:*

మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పోట్ల శ్రీనివాసరావు మండల పరిధిలో పెద్దమునగాల, తీగలబంజర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మదన్‌లాల్ గెలుపు కోసం కృషి చేయాలని, ప్రతిఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోట్ల శ్రీనివాసరావు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో టీఆర్ఎస్ అభ్యర్ధి మదన్‌లాల్ పర్యటన



*కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలంలో వైరా బీఆర్ఎస్ అభ్యర్ధి మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆదివారం పర్యటించారు. ఉసిరికాయలపల్లిలో జరిగని వేడుకలలో కారేపల్లిలో సుతారి మేస్త్రీ చెవుల నాగేశ్వరరావు మృతదేహానికి నివాళ్ళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉసిరికాయలపల్లి, గిద్దవారిగూడెం గ్రామాలలో పర్యటించి ప్రముఖులను కలసి మద్దతును కోరారు. ఈ సందర్బంగా బానోత్ మదన్‌లాల్ మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ప్రజల స్దితిగతులు తెలిసిన నేత అని దానిని అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్న రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనన్నారు. వైరా నియోకవర్గంలో బీఆర్ఎస్ అత్యదిక మెజార్టీతో గెలిపించాలని, 3వ సారి కేసీఆర్‌ను సీఎం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ జడ్పీటీసీ ఉన్నం ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ జడల వసంత, ఉప సర్పంచ్ మనిగొండ నాగేశ్వరరావు, నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్, భూక్యా చందునాయక్, తెలగొర్ర రాజేష్, పొడుగు హరీష్, పెర్ని వెంకటేశ్వర్లు, చెవుల చందు, ఆదెర్ల రామారావు, పాల్గొన్నారు.

## నేడు కోట మైసమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

*కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

దసరా పండుగ పర్వదినాన విజయదశమి రోజున ప్రారంభమైన కోట మైసమ్మ జాతర నిర్విరామంగా కొనసాగిన అనంతరం సోమవారం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు పొండర్ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాలచార్యులు ఆదివారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... దసరా జాతర నిర్వహణలో దేవాదాయ శాఖ సిబ్బందితో పాటు పోలీసులు, ప్రజలు సహకరించి విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా కారేపల్లి రూరల్ సిఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పి రామారావుల పరిరక్షణలో ట్రాఫిక్ నియంత్రణ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకున్న చర్యలు సత్‌ఫలితాలు ఇచ్చినట్లు తెలిపారు. గ్రామంలో ఈ నెల 23నుంచి, 27 వరకు నిర్వహించిన జాతర ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపును ఆలయ నిర్వహాఖ కమిటీ సభ్యులు ఉదయం 9గంటల నుంచి ఈ హుండీల లెక్క ప్రారంభం అవుతుందన్నారు.




# ఆది నుండి మాది కాంగ్రెస్ కుటుంబమే

## సత్తుపల్లి టికెట్టు ఆశిస్తున్న కత్తుల అరుణ

*సత్తుపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త):*

కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి కోసం తమ కుటుంబం పూర్వం నుండి పార్టీలోనే కొనసాగుతున్నామని మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ కత్తుల శాంతయ్య ద్వితీయ కుమార్తె కత్తుల అరుణ పేర్కొన్నారు. సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పూర్వం తన తండ్రి పాలేరు నియోజకవర్గం నుండి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఆ నాటి నుండి తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటు పడుతూ వస్తుందని ఆమె అన్నారు. ఎమ్మెల్యేగా పాలేరు నియోజకవర్గంలో తన తండ్రి ప్రజలకు




అభివృద్ధి చేస్తూ అలాగే ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. తండ్రి మరణించిన అనంతరం కూడా తమ కుటుంబం అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పార్టీనే నమ్ముకొని జీవిస్తున్నామని సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఎస్సీ అభ్యర్థిగా తాను పోటీ చేయడానికి ఇటీవల కాంగ్రెస్ అధిష్టానానికి కూడా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు ఒక సీటు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరడం జరిగిందని దీనిలో భాగంగా సత్తుపల్లిలో కూడా మాదిగలకు సీటు ఇవ్వాలని కోరడం జరుగుతుందని, దీనిలో భాగంగా తాను సత్తుపల్లి టికెట్టు కోసం ఆశిస్తున్నానని ఆమె అన్నారు. తండ్రి కత్తుల శాంతయ్య వారసులుగా తాను రాజకీయాల్లో చేరి ప్రజలకు సేవ చేయాలని తపనతో వచ్చానని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్టును తనకు కేటాయించాలని కోరుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ గద్దర్ కుమార్తెకు, మధిరలో భట్టి విక్రమార్క ఎస్సీ మాలలకు కేటాయించారని, అదే విధంగా సత్తుపల్లిలో మాదిగ కులానికి చెందినటువంటి నాకు సీటు కేటాయించాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కత్తుల అరుణ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బోయ కులస్థులను ఎస్టీలుగా పరిగణించాలి



*సత్తుపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి మండలం, సదాశివునిపాలెంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి బోయ సంఘ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌పాలెం సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వాల్మీకి బోయలను ఎస్టీ కులస్తులుగా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని బోయ సంఘ సభ్యులు సాకి సరబయ్య, సాకి వెంకటేష్, సాకి వెంకయ్య, వెంకటేష్, కనిగంటి వెంకటేష్, కనిగంటి శ్రీను, నలమోతుల నాగరాజు, కృష్ణ శివ ప్రసాద్, కృష్ణ కళ్యాణి స్వామి, మారేశ్వరరావు, నాగలక్ష్మీ, శ్రీను, ధనమ్మ తదితర సంఘ సభ్యులతో ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు మందపాటి సూర్య ప్రకాష్‌రెడ్డి, ఆళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లంకపల్లిలో బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రచారం


*పెనుబల్లి, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కొత్త లంకపల్లి గ్రామంలో ఆదివారం గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రచారం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత సండ్ర వెంకట వీరయ్యను నాల్గవ సారి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయం వెంకటేశ్వరరావు, చిలుకూరి వెంకట రామారావు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘాటెక్కిన ఉల్లి

*కల్లూరు, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని పలు దుకాణాల్లో ఉల్లి ధర ఘాటెక్కింది. గత కొద్ది రోజుల నుంచి రూ. 20, 40, 60 వరకు ధర పలుకుతుంది. మరి కొన్ని దుకాణాలలో రెండు రకాలుగా ఉన్న ఉల్లిగడ్డలు వంద రూపాయలకు అమ్ముతున్నారు. వర్షాభావ పరిస్థితుల వలన దిగుబడి తక్కువగా ఉండటంతో ధర ఒకేసారి ఏకంగా పెంచారు. కూరలలో తప్పనిసరిగా, తాలింపులలో వేయాల్సి ఉండగా, కూర వండితే ఉల్లిగడ్డ వేయాల్సిందే. ఎంత డిమాండ్ ఉన్న తప్పనిసరిగా కొనుగోలు చేయాల్సి ఉండటంతో గృహస్తులు, వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎంత ధర అయినా కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం ఉల్లిధరపై నియంత్రణ ఉంచి, అందుబాటులోకి ఉల్లిగడ్డ ధరలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల్లో ఎన్నికలపట్ల ఆత్మవిశ్వాసం కలిగేలా సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

*చండ్రుగొండ, పేట,29అక్టోబర్,(ప్రభాతవార్త):*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ,ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా కేంద్ర సాయుధ బలగాలతో



ఫ్లాగ్‌మార్చ్ కవాతు నిర్వహించడం జరిగిందని చండ్రుగొండ, పేట ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఆదివారం చండ్రుగొండ, పేట పోలీస్‌శాఖవారు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు చిత్రియాల,గాగిళ్లపురం ,చండ్రుగొండ, పేట, ముదుదండ్ల, పొల్యానాయక్‌తండా గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి భయాందోళనలకు తావు లేకుండా చేయడంలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భరోసా, భద్రత కల్పించడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి మండలంలో అన్ని గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితోపాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు మద్యం,ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టులలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

## అల్పాహారం అమలుకు ముందుకు రాని ఏజెన్సీలు

*నడిగూడెం, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):*

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలుకు మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీలు ముందుకు రావడం లేదు. ఈనెల మొదటి వారంలో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించింది. ముందుగా నియోజకవర్గంలోని ఒక్కొక్క పాఠశాలలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 26న పాఠశాలలను పున :ప్రారంభించారు. కాని ఏజెన్సీల సభ్యులు అల్పాహారం అమలు చేసేందుకు ముందుకు రావడం లేదు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం కొనసాగని పరిస్థితి నెలకొంది. పేద విద్యార్థుల ఆకలిమంటను తీర్చేందుకు ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. రోజుకో ఒక రకమైన అల్పాహారాన్ని అందించేలా మెనూను రూపొందించారు. ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోవని ఏజెన్సీలు ముందుకు రావడం లేదు. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు నెలవారీగా చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అల్పాహారం బిల్లులు కూడా వస్తాయో రావో అనే సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే బిల్లులు సరిపోకపోవడంతో నష్ట పోతామనే ఉద్దేశ్యంతో అల్పాహారం నిర్వహించేందుకు ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. పేద విద్యార్థుల ఆకలిమంటలు కూడా తీరని పరిస్థితి నెలకొంది. అధికారులు కూడా అల్పాహార పథక నిర్వహణ ఏజెన్సీల ఇష్టానికే వదిలేశారు.

## తోటి సహచరులకు లక్షా ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయం



*తల్లాడ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుడు అనారోగ్యానికి గురి కాగా రూ. 80 వేలు ఆర్థిక సహాయం అందజేయటంతో పాటు మరో మిత్రుడు చనిపోగా ఆయన సతీమణి అనారోగ్యానికి గురికాగా చికిత్స నిమిత్తం రూ. 35,500/-లు అందజేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఇటీవల అన్నారుగూడెంకు తంబళ్ళ ప్రసాద్ ఇటీవల మృతిచెందారు. ఆయన సతీమణి అనారోగ్యం పాలవడంతో విద్యార్థులు తమ వంతు కర్తవ్యంగా మిత్రుడి జ్ఞాపకార్థం రూ. 35, 500/-లు సేకరించి యూనివర్సల్ పాఠశాల కరస్పాండెంట్ టికె ప్రసన్నన్‌కు అందజేశారు. అలాగే షేక్ వలీ అనే పూర్వ విద్యార్థి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా తోటి విద్యార్థులు రూ. 80,000/-లు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఏది ఏమైనా పూర్వ విద్యార్థుల్లో ఒకరిద్దరు ఉద్యోగస్తులు మినహా మిగిలిన వారంతా సాధారణ వ్యక్తులే. ఏది ఏమైనా లక్షా 35 వేల రూపాయలు సేకరించి తమ దాతృత్వాన్ని కాపాడుకోవడం కోసం ఆర్థిక సహాయం అందజేయటం శుభపరిణామం. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్, తిరునగరి రంగారావు, కొత్తూరి సతీష్, మొక్కా సైదులు, నీలం కిరణ్, వార్డు సభ్యుడు రఘు, షేక్ లతీఫ్, గుడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడలో ప్రచారం




*తల్లాడ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ తల్లాడలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని చికెన్ దుకాణాలు, మటన్ దుకాణాల వ్యాపారుల వద్దకు వెళ్ళి ఎమ్మెల్యే సండ్రకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనసానందం ప్రథమ వర్ధంతికి హాజరైన కేసరి

*కల్లూరు, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో ఆదివారం నిర్వహించిన టీచర్ మనసానందం ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కొర్లగూడెం సొసైటి చైర్మన్ కేసరి వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై మనసానందం చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

## కందాళ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

పాలేరు అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి గెలుపు తోనే అభివృద్ధి సాధ్యమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ప్రజలు అందరూ అభివృద్ధినే కోరుకుంటున్నారని, కాంగ్రేస్ మాయమాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన చెప్పారు. రోజురోజుకు బిఆర్ఎస్‌లో చేరికలు అధికమౌతున్నాయని ఆయన చెప్పారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామంలోని వివిద రాజకీయ పార్టీలకు చెం దిన 14 కుటుంబాలు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారందరికి ఆయన గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్ది కందాళ ఉపేందరరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, స్దానిక ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, మండల బిఆర్ ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, నల్లాని మల్లిఖార్జునరావు, కమదన ప్రవీణ్, సాగి రామారావు, దేవరశెట్టి రాము, పగిడిమర్రి అజయ్, కాసాని వెంకటేష్, వల్లిపైరు ప్రవీణ్, గుగులోత్ నాగయ్య, శెట్టిపల్లి నర్సింహరావు, రావెళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రేస్ ప్రచారం చేసిన పొంగులేటి మాధురి



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

మండ్రాజుపల్లికొత్తూరు గ్రామం నందు ఆదివారం పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి గడప గడపకు కాంగ్రేస్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రేస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేసారు. కాంగ్రేస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాధురికి మహిళలు, ప్రజలు బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కడియాల శ్రీనివాసరావు, మామిడి వెంకన్న, కడియాల నరేష్, తాటికొండ కన్నయ్య, కొమరగిరి హనుమంతరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, నెల్లూరి అప్పారావు, నర్రా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంజాలను కలిసిన అనిల్‌కుమార్‌రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

కాంగ్రేస్ పార్టీ భువనగిరి నియోజవకర్గ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్‌ను ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ తదితరులున్నారు.

## ఇంటింటి ప్రచారంలో పైళ్ల సతీమణి వనిత

*బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్ర పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సిఎం కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ మరోసారి పైళ్లకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, మండల మహిళా అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, ఇందిరమ్మ కాలనీ వాసులు పాలకూర గోపాల్, పొట్ట వెంకటేశం, తదితరులున్నారు.

## ఎఐవైఎఫ్ మహాసభలకు తరలిన నాయకులు



*ఖమ్మం రూరల్, అక్టోబర్ 29, ప్రభాత వార్త*

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామం నుంచి ఎఐవైఎఫ్ రెండోవ రాష్ట్ర మహాసభలకు జిల్లా యువజన సంఘం నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఇక్కడి నుంచి బయలు దేరిన బస్సును సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్‌ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణఫ, ఉపాధ్యక్షులు ఘనపరపు ఉపేందర్, వర్కింగ్ ప్రెసిండెంట్ అబ్బూరి మహేష్, సహాయ కార్యదరుశలు మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, మల్లబోయిన ఉపేందర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, యువజన సంఘం సభ్యులు దండి రమేష్, మామిడాల కిరణ్ తదితరులు ఉన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరగాలి



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పిండిప్రోలు, బీరోలు, మేడిదపల్లి, తెట్టలపాడు, పాతర్లపాడు, జల్లేపల్లి, సుబ్లేడు పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌ను కూసుమంచి సర్కిల్ సీఐ జితేందర్‌రెడ్డి స్దానిక ఎస్సై వరాల శ్రీనివాస్‌లు ఆదివారం పరిశీలించారు. గత ఎన్నికల్లో జరిగని పొరపాట్లను పునరావృత్తం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టేందుకు పోలింగ్ బూత్‌నలు పరిశీలించారు. ప్రజలు ఏలాంటి ఆటంకాలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. గ్రామంలోని వివిధ రాజకీయ నాయకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని పలు ప్రధాన కూడలల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అంతర్ జిల్లాల నుంచి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గతంలో గ్రామాల్లో ఘర్షణలు సృష్టించి రౌడీషేటర్లుగా నమోదైన వ్యక్తులను బైండోవర్ చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో ఉన్న బెల్టు షాపులను తహాశీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయించగా మండల పరిధిలోని ఏలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్టు చేసేందుకు గ్రామాలను గుర్తించి ఎట్టి పరిస్దితిలో పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులు ముందస్తు ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్

చిలుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త ; ప్రజలే ప్రాణంగా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. మండలంలోని బెతవోలు గ్రామంలో ఆదివారం జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య ఆధ్వర్యంలో వివిద పార్టీలకు చెందిన 200 కుటుంబాలు ఆదివారం పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చెరారు. చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, మాజీ ఎంపిపి బజ్జూరి వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, కార్యదర్శి హనుమంతరాఆవు, నాయకులు యడవెల్లి పుల్లారావు, బాదె ఆంజనేయులు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నేలకొండపల్లి మండల కాంగ్రేస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు షేక్.ఖాజామియా వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖాజామియా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలనతో ప్రజలు విసుగు చెందారని ఆయన విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సిఎం కేసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేసారని ఆయన ఆరోపించారు. సిఎం కేసిఆర్ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంతరెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ బలం పుంజుకుందని ఆయన చెప్పారు. కాంగ్రేస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటున్నాయని ఆయన చెప్పారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ మైనార్టీసెల్ నాయకులు షేక్.సుభాన్‌మియా, మదార్, అహ్మద్, నజీమబేగం, ఖయ్యాం, బాబు ఇమ్రాన్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## కాశయ్య కాంగ్రేస్‌లో చేరిక



*నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:*

బోదులబండ గ్రామంకు చెందిన పిఏసిఎస్ అధ్యక్షుడు అనంతు కాశయ్యతో పాటు మరి కొందరు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రేస్ ప్రచార కమిటీ కోచైర్మన్, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో వారు కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీలో చేరిన బోదులబండ పిఏసిఎస్ అధ్యక్షుడు అనంతు కాశయ్యతో పాటు గ్రామ రైతుబందు కమిటీ కన్వీనర్ కొడాలి రాజగోపాలరావు, సింగిల్ విండో డైరక్టర్ గండారపు రామారావు, నాయకులు యర్ర చలపతిరావు, పొట్టపింజర సత్యం లకు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రేస్ అభ్యర్ది పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రేస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బోదులబండ గ్రామ మాజీ సర్పంచ్ కట్టెకోల నాగేశ్వరరావు, ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, కాంగ్రేస్ నాయకులు కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో వికలాంగుల ఉద్యమాలు ఆపలేరు

*చిలుకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త ;*

అక్రమ అరెస్టులతోని వికలాంగుల ఉద్యమాలు ఆపలేరని తనపై వెయ్యిఅక్రమ కేసులు పెట్టిన అక్రమ నిర్బంధాలు చేసిన తన తృటిలో ప్రాణం ఉన్నంత వరకు వికలాంగుల రాజ్యాధికార సాధనకై పోరాటం కొనసాగిస్తానని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ పెర్కొన్నారు. కోదాడలో జరుగు కేసీఆర్ పర్యటన నేపద్యయంలో తెల్లవారుజామున ముందస్తుగా తనను అరెస్టు చేశారని సమాజంలో అణగారిన వర్గమైన వికలాంగుల సమాజం హక్కుల కోసం పోరాడుతున్న తన లాంటిఉద్యమకారులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్దమన్నారు. సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి బర్మావత్ సీతారాంసింగ్ స్టేషన్‌లో కలిసి సంఘీబావం తెలిపి రాజేష్ అరెస్టు అప్రజాస్వామికం అని ఖండించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఆ మహానేత ఇక్కడ చేసిన ఒక్క అభివృద్ధి చూపించాలి
-నమ్మిన కేసీఆర్‌కే వెన్ను పోటు పొడిచిన నీకు ప్రజలు ఒక లెక్క
-అధికార దాహంతో వెంపర్లాడుతున్న వారికి సరిగ్గా బుద్ధి చెప్పండి
-ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం నగరం 49వ డివిజన్ నందు తీగల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, 25వ డివిజన్ నందు స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో రిక్కా బజార్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిధిగా హాజరైన ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ప్రసంగించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుండి ఒక మహా నేతగా చెప్పుకునే వ్యక్తి వస్తున్నాడని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి ప్రదాత అని ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నారని, నేను అడుగుతున్న ఇక్కడ చేసిన ఒక్క అభివృద్ధి చూపించాలని, డివిజన్‌లలో ఒక్క రోడ్డు కానీ సీసీ డ్రైన్ కానీ వేసాడా, ఏం చేశారని అభివృద్ధి ప్రదాత అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని ప్రశ్నించారు. ప్రజలకు ఆ మాత్రం తెలవదా, ఇక్కడి నుండి వెళ్లగొట్టబడినవాడివేగా నీకు తెలుసు, వెళ్లగొట్టిన ప్రజలకు కూడా తెలుసు అని అన్నారు. నమ్మి పదవులు ఇచ్చిన కేసీఆర్‌కే వెన్ను పోటు పొడిచిన నీకు ప్రజలను వెన్ను పోటు పొడవవవు అన్న గ్యారంటీ ఏమిటని ప్రశ్నించారు. కేవలం అధికార దాహమే తప్ప మరే ఇతర కాంక్ష లేదని, పదవుల అంటే ఆశ లేదు అన్న నువ్వు నిన్ను నమ్మిన బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరి, పాలేరు టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేసి విఫలయత్నం చెంది, ఇప్పుడు ఖమ్మం చేరావని, ఇదే గామ మీ నిబద్ధత అని విమర్శించారు. అధికార దాహంతో వెంపర్లాడుతున్న వారికి సరిగ్గా బుద్ధి చెప్పి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలపించి, కాంగ్రెస్ అభ్యర్థిని శాశ్వతంగా ఇంటికి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల సమన్వయకర్త ఆర్‌జేసీ కృష్ణ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఈశ్వరప్రగాఢ హరిబాబు, మాజీ కార్పొరేటర్ ఉట్కూరి లక్ష్మీ సుజాత రవికాంత్, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, పారా నాగేశ్వరరావు, డాక్టర్ సతీష్ బాబు, రాంబాబు, పర్చా రంగారావు, లంక శ్రీనివాస్, సుబ్బారావు, మన్నెం వెంకటరమణ, పవన్ కుమార్, నల్లమోతు కోటయ్య, వేముల సుధీర్, 25వ డివిజన్ నుండి మేయర్ పునుకొల్లు నీరజ, సక్సెస్ స్కూల్ అధినేత నాగేశ్వరరావు, శ్రీ మేధా స్కూల్ అధినేత వెంకన్న, ఫాన్సీ షాప్ అధ్యక్ష, కార్యదర్శి నాగిశెట్టి రాధ, యాదగిరి, నాగేశ్వరరావు, రంగరాజులు సారంగపాణి, గుజ్జర తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి చెంతకు అసంతృప్తులు

-రసవత్తరంగా మారుతున్న పినపాక రాజకీయం

**మణుగూరు, అక్టోబర్29, ప్రభాతవార్త.**
రాష్ట్రంలో నవంబర్30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం ఏఐసీసీ విడుదలచేసిన రెండోవిడుత అభ్యర్థుల జాబితాతో పినపాక రాజకీయాలు వేడెక్కాయి. 17మంది ఆశావహులు కాంగ్రెస్ టికెట్ ఆశించగా జాబితాలో చోటు దక్కించుకున్న పాయం వెంకటేశ్వర్లుపై మిగిలిన ఆశావహులు గుర్రుగా వున్నారు. తామంతా అసంతృప్తితో వున్నామని బహిరంగంగా ప్రకటనచేసిన ఆశావహులు కాంగ్రెస్ అధిష్టానం నుండి తమకు సరైన భరోసా కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో అసంతృప్తులను అక్కున చేర్చుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నుండి ఆహ్వానం అందుతుందని కొందరు ఆశావహులు భావించినప్పటికీ అటువంటి పిలుపులేవీ అందలేదని తెలిసింది. శుక్రవారం ఏఐసీసీ రెండో జాబితాలో పాయం పేరు రావడంతో రగిలిపోయిన నేతలకు పొంగులేటి నుండి మంచి ఆఫర్ వచ్చినట్లు తెలిసింది. ఆదివారం స్థానికంగా పినపాక నియోజకవర్గంలో పలువురు ఆశావహులు పాయం తుళ్ళూరి బ్రహ్మయ్యతో జరిపిన విస్తృత చర్చల అనంతరం నేరుగా పొంగులేటి నోటినుండి తమకు జరిగే న్యాయం గురించి విన్న తరువాతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని పాయంకు తెలిపినట్లు సమాచారం. ఆలస్యం అమృతం విషం అన్నట్లు పరిస్థితులు ఏ క్షణంలో ఎలా మారుతాయో ఊహించడం కష్టమని భావించి ఆశావహుల్లో కీలకమైన నలుగురిని హడావిడిగా ఖమ్మం తరలించారు. పొంగులేటి చెంత పినపాక కాంగ్రెస్ అసంతృప్తులు పూర్తిస్థాయిలో సంతృప్తితో తిరిగి వస్తారని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

# విజయం మనదే..

-ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా యుద్ధం చేయాలి
-ప్రభుత్వ పథకాలపై ఫోకస్ ఉండాలి
-మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29**
విజయం మనదే అని ఎన్నికల్లో మెజార్టీ కోసం పని చేయాలని ప్రచారంలో పవర్‌ఫుల్ వెపన్ సోషల్ మీడియా అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు నిర్వహించిన మణుగూరు మండల, పట్టణ సోషల్ మీడియా వారియర్స్ ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పని చేయాలని అత్యధిక మెజార్టీ కోసం యుద్ధం చేయాలని అన్నారు. ఈ ఎన్నికల్లో సోషల్ మీడియా సత్తా చాటాలని అనవసర పోస్టులు పెట్టరాదని పథకాలపై ఫోకస్ ఉండాలన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన ప్రజా సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రజలకు తెలపాలన్నారు. అనంతరం 61 బూత్ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ ఏర్పాటుతోపాటు మండల, పట్టణ సమన్వయ కర్తలను నియమించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు కర్నే మురళీ, పినపాక నియోజకవర్గ అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి, తాళ్లపల్లి నాగరాజు, బానోతు పుష్పలత, దేగల సంపత్‌కుమార్, చెలికాని రామకృష్ణ, సురేంద్ర పటేల్, మారోజు రమేష్, గుంటక యేశవ్, ప్రవీన్, అఖిల్‌కుమార్, నర్సింహా, సంఘీత్, బాజీ, అనూష, యువరాజు, శివశంకర్, యువజన నాయకులు మిట్టపల్లి సాగర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల్లో ముమ్మర తనిఖీలు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి డబ్బు, మద్యం అక్రమ తరలింపులు కొనసాగుతుంటాయనే నేపథ్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులు వద్ద పోలీసులు వాహన తనిఖీలు పకడ్బందీగా చేపడుతున్నారు. సిబ్బంది ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఇప్పటికే హెచ్చరించగా ఆదివారం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లో గల ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద టౌన్ సీఐ నాగరాజు రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనిఖీలలో పాల్గొంటున్న పట్టణ పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేయాలని, ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే వదిలి పెట్టాలని ఆయన తెలిపారు.

# భద్రాద్రి దేవస్థానంలో చంద్రగ్రహణం అనంతరం భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం

-భద్రాద్రి రామయ్యను అధికసంఖ్యలో దర్శించి తరించిన భక్తజనం
-కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



శనివారం పాక్షిక చంద్రగ్రహణం కారణంగా భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో మధ్యాహ్నాం 3.30 గంటల వరకు భక్తుల దర్శనాలను కొనసాగించి అనంతరం దేవస్థాన తలుపులు మూసి వేశారు. అర్చకస్వా ములు సాయంత్రం 5 గంటల లోపుగా సాయంకాల ఆరాధన, దర్బారు సేవ, చుట్టుసేవ, నివేదన జరిపి అన్ని ముగించారు. తిరిగి ఆదివారం ఉదయం 3 గటలకు ఆలయం తెరిచి సుప్రభాతం, శుద్ధి సంప్రోక్షణం, తిరువారాధన, నివేదన జరుగు నని, తిరు మండపములు, అభిషేకములు, నివేదన ఏకాంతంగా అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి భక్తులకు దర్శనం, పూజలకు ప్రవేశం పునఃరుద్ధరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సెలవు దినం కావడంతో వందలాది మంది భక్తులు భద్రాద్రి శ్రీసీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీస్వామి వారి దేవస్థానంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు.

**-కన్నులపండువగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# నోటుతో ఓటును కొనే బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి

-సీపీఐ (మావోయిస్టు) చర్ల - శబరి కమిటీ కార్యదర్శి అరుణ

**చర్ల ప్రభాతవార్త :**



నోటుతో ఓటును కొనే బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి, ప్రజాస్వామిక తెలంగాణను సాధిద్దాం అని, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని చేద్దాం అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల - శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. 5 సంవత్సరాలకు ఒకసారి ఒకసారి జరిగే నాజకీయ రాజకీయ క్రీడ దగ్గరపడుతుండడంతో పార్లమెంట్ పార్టీలన్ని ఒకరిని మించి మరొకరు పోటీ పడి హామీల వర్షం గుప్పించారని, డబ్బు, మద్యం పారిస్తూ కులం, మతం అనే దుర్మార్గాలను ఓట్ల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. గెలిచిన అభ్యర్థులను కొని అధికారం చేపడుతున్నారని, మీరు ఓట్లు వేసే బానిసలు, మేము ఓట్లను వేయించుకునే యజమానులం అనే ఈ తంతును బూటకపు ఎన్నికలు అని అనకుండా మరేమంటామని ఈ ప్రకటన ద్వారా వెల్లడించారు. అదేవిదంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకుల కొన్ని విషయాలు నిలదీయాలని సూచించారు. ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 5వ,6వ షెడ్యూల్ 244(1)(2), పెసా 1996 చట్టం, అటవీ భూముల గుర్తింపు చట్టం-2006, జీవో నెంబర్ 3,1/70, ఎందుకు అమలు చేయడం లేదని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్భందీగా అమలు చేస్తూ ఆదివాసీ, దళితులపై జరుగుతునన అన్యాయాలను, అత్యాచారాలను అపగలిగారా అని, దళితులతో సహా భూమిలేని రైతాంగాన్ని భూమి ఇవ్వగలరా ? ప్రతి మండల సెంటర్‌లో మండీలు ఏర్పాటు చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధర, ఉచిత ఎరువులు, సాగునీరు కల్పించగలిగారా వంటి తదితర ప్రశ్నలు అడగాలని ప్రజలను కోరారు. ఆకలి, దరిద్ర్యం, దోపిడి, అసమనతలు లేని సమసమాజ స్థాపన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.